ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phones: Editorial — 74003
Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

Regd. H. 309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111607

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాలియల్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 18	1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ...	1-20
కంపెనీ, టెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ ...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 7 : సంచిక 83 ★ సికింద్రాబాద్ 24-12-1966 శనివారం ★ 6 పేజీలు : 8 పైసలు

రాజకీయ, ఆర్థిక, సాంఘిక లక్ష్యాల వైరుధ్యాల వల్ల వర్ధమాన దేశాల అనిశ్చిత స్థితి

ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో కేంద్రమంత్రి అశోక్ మెహతా ప్రసంగం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 23 (యు.ఎన్ ఐ)

ప్రజాస్వామ్యం, నియంతృత్వం అనే రాజకీయాదర్శాల మధ్య, పెట్టుబడిదారి విధానం, సోషలిజం, ఆర్థికలక్ష్యాల మధ్య, సాంస్కృతిక జీవనంలో అధునాతనత్వం, సంప్రదాయవాదం మధ్య అభిప్రాయభేదాలు చెలరేగగా, కొత్తగా అవతరించిన స్వతంత్రదేశాలలోని వర్ధమాన సామాజిక వ్యవస్థలు తీవ్రమైన అనిశ్చిత పరిస్థితి నెదుర్కొంటున్నాయి అని కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ అభిభాషించారు.

ఉస్మానియావిశ్వవిద్యాలయప్రాంగణంలోని ఉద్యానవనంలో ఏర్పాటైన పట్టప్రదానోత్సవంలో స్నాతకోపన్యాసంచేస్తూ శ్రీ అశోక్ మెహతా పై విధంగాఅన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు;-

మిగిలిన రెండు రకాల (పెట్టుబడిదారీ-సోషలిస్టు) సంపన్న సమాజాలు తమతమ వ్యవస్థా రీతులను ఇతర దేశాలపై రుద్దాలని గట్టిగా యత్నిస్తున్న ఫలితంగా వర్ధమాన దేశాలలోని అస్థిర పరిస్థితి మరింత తీవ్రమైనది.

నేడు ఆ ప్రగామి సమాజాలు రూపొందిన దేశాలలో సామాజిక పరివర్తనానికి కారణ భూతమైన సార్వజనీన శక్తులే ఈ వర్ధమాన దేశాలలో కూడా నేడు పరిణామాలకు కృషి జరుపుతున్నాయి. పరిణతి చెందిన రెండు తరహాల సామాజిక వ్యవస్థల మధ్య విభేదాలు పెరగడం, యథాతథంగా ఉండటానికి మారుగా తగ్గటమే జరుగుతుంటే, అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్త జోక్యం అనే వాటికి అస్కారమే లేకుండా పోతుంది.

గత కొన్ని దశాబ్దాల కాలంలో ప్రపంచవ్యాప్తంగా సంభవించిన సామాజిక పరిణామాలు, కొత్త పాలకమధ్య అనంతంగా సాగుతున్న సంఘర్షణ గురించి వివరించటానికే శ్రీ అశోక్ మెహతా తమ ప్రసంగాన్ని పూర్తిగా వినియోగించారు.

శ్రీ మెహతా యింకా యిలా అన్నారు:-

ఆర్థికవ్యవస్థపై సామాజిక యాజమాన్యం

ఆర్థికవ్యవస్థపై సామాజిక యాజమాన్యం నెలకొల్పటమనేది గత 50 సంవత్సరాల కాలంలో సంభవించిన అత్యంత ప్రధానమైన సాంఘిక పరివర్తనం. అయితే ఈమార్పు పెట్టుబడిదారీ దేశాలలో మందకొడిగానూ సోషలిస్టు దేశాలలోను, ఆఫ్రికా ఆసియాలలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో ఒక్కుమ్మడిగానూ జరిగింది. రష్యన్ విప్లవం నాటికే "స్వేచ్ఛా వాణిజ్య పెట్టుబడిదారీ విధానపుదుష్ఫలితాలు లోకవిదితమైనవి. ఉత్పత్తి, ఉద్యోగావకాశాలు, ఆదాయాలలోతరుచుగా సంభవించే మాంద్యాలు సంక్షోభాలుఉత్పత్తిఫలితం. సంపద పంపిణీలో అసమానతలు. ధరలు, ఉత్పత్తిపై దుష్ఫలితాలను కలిగించే గుత్త యాజమాన్య పద్ధతులకు సమాజంగా దానిలోఉన్న ఆస్కారంవంటి వాటిని అందరూ గుర్తించారు. వాటిని చక్కబరిచే మార్గాలు రూపొందలేదు. ఫలప్రదమైన ఆర్థిక ప్రణాళికాబద్ధ విధానాన్ని రూపొందించటానికి రష్యాకు 10 సంవత్సరాలుపట్టింది. ప్రణాళికలపై ఆర్థిక విధానంపై రష్యాలో ఒకవైపున ప్రయోగంజరుగుతుండగా అటుమరొకవైపున పశ్చిమ రాజ్యాలలో తీవ్ర ఆర్థిక సంక్షోభం సంభవించింది. దానిఫలితంగా పెట్టుబడిదారీ విధాన పునర్నిర్మాణం. సంక్షోభాల నివారణారీతులతో కూడిన ద్రవ్య విధానం, గుత్త యాజమాన్య నిరోధక చట్టాలు, పొదుపుచేసిపెట్టుబడులు పెట్టడంద్వారా ఆర్థిక వ్యవస్థ పూర్తి పాలనం మేరకు సంపూర్ణంగా ఉపాధికల్పనకు ప్రభుత్వ విధానాలను సూచించిన కీన్స్ (ఆర్థిక శాస్త్రవేత్త) సిద్ధాంతాలు, ఆదాయం పన్నులు, ఆస్తిపన్నుల ద్వారా ఆదాయాలలో సంపద పంపిణీలో సమానత్వ సాధనవంటి పరిష్కార మార్గాలు రూపొందాయి. పెట్టుబడిదారీ దేశాలలో అది ప్రధానమైన మలుపుగా భావించవచ్చు.

(మిగతా 2వ పేజీలో)

రేషన్ కోతపై తెన్నేటి విమర్శ

హైదరాబాద్, డిసెంబర్ 23

కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా "లూప్ లైన్" పట్టినదని దానినుండి ప్రభుత్వాన్ని సరియైన మార్గానికి మరల్చగల అవకాశాలు కానరావడం లేదని ప్రతిపక్షనాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

రేషన్ తగ్గింపు చర్యపై వ్యాఖ్యానిస్తూ శ్రీ విశ్వనాథం పై విధంగా అన్నారు.

రేషన్ ఇంకాతగ్గించడం శోచనీయం. ఆహారోత్పత్తి పెంచడానికై పాలాలకు నీరు సరఫరా చేయడంలేదు, రసాయనిక ఎరువులు, మంచి విత్తనాలు సరఫరా చేయడంలేదు. ప్రజలకు ఆహారంసరఫరా చేయడంలేదు. పైగా పిల్లలను కనవద్దని ఉద్బోధిస్తున్నది. కాంగ్రెస్ పూర్తిగా "లూప్ లైన్" పట్టిన దనడానికి ఇంతకంటె నిదర్శనం అక్కరలేదని శ్రీ విశ్వనాథం అన్నారు.

ఒక్కొక్క లూప్ ఖరీదు 15 పైసలే అయినప్పటికి ప్రభుత్వం నాలుగవ ప్రణాళికలో లూప్ కార్యక్రమానికి 239 [illegible] నిధి కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి ఇంత పెద్ద మొత్తం కేటాయించేకన్నా చాగార్డుసాగర్ వంటి భారీప్రాజెక్టులకు ఈమొత్తాన్ని మళ్లిస్తే ఆహారోత్పత్తి పెరుగుతుందని శ్రీ విశ్వనాథం అన్నారు

పోలీసు కాల్పులపై విచారణకు అనధికార కమిటీల ఏర్పాటు

తెన్నేటి విశ్వనాథం వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 23

ఉక్కు ఫ్యాక్టరీకై ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఆందోళన సందర్భంగా పోలీసులు కాల్పులు జరిపిన 11 పట్టణాలలోను స్థానిక న్యాయవాదుల సంఘాల అధ్యక్షుల నాయకత్వంలో అనధికార దర్యాప్తు సంఘాలను ఏర్పాటు చేసినట్టు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడిక్కడ చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై అఖిల పక్ష కార్యాచరణ సంఘం అధ్యక్షులు కూడా అయిన శ్రీ విశ్వనాథం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి బుధవారంనాడు నగరానికి తిరిగి వచ్చారు.

ఈ అనధికార సంఘాల నివేదికలు అందిన తరువాత, హైకోర్టుకు చెందిన సీనియర్ న్యాయవాదులసంఘం వాటిని తనిఖీచేసి ప్రచురణకు సమగ్రమైన ఒక

(మిగతా 2వ పేజీలో)

పాఠకులకు విజ్ఞప్తి

ప్రస్తుతం న్యూస్ ప్రింటు, మరియు ఇతర ముడి పదార్థాల ధరలు పెరిగిపోయినందువల్ల ఉత్పత్తి విలువ పెరిగింది. తదనుగుణంగా వార్తా పత్రికలు అనేక సమస్యలు ఎదుర్కొంటూ పత్రిక ముద్రణ జరుపవలసివస్తోంది. ఈ కారణాలవల్ల ప్రస్తుత "ఆంధ్రభూమి" ధర కొనసాగించడం దుస్తరమౌతున్నది.

అందువల్ల ది. 1-1-1967వ తేదీ నుండి "ఆంధ్రభూమి" ధర మామూలు రోజుల్లో 10 పైసలు, ఆదివారాలు 13 పైసలకు పెంచడమైనది. గనుక ది. 1-1-67వ తేదీ నుండి చందా రేట్లు ఈ దిగువ వివరించిన విధంగా ఉంటాయి:

చందా వివరములు

	ఏజంటు ద్వారా రు.	పోస్టు ద్వారా రు.	విమానం ద్వారా రు.
[illegible]	3-30	—	—
మూడు నెలలకు	10-00	11-50	13-25
అర సంవత్సరానికి	20-00	22-50	26-00
సంవత్సరానికి	40-00	44-00	50-00

ఇట్లు
సర్క్యులేషన్ మేనేజరు

ఉద్యమం కొనసాగాలని గోరక్షాసమితి నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (పి.టి.ఐ.)

పూరీ పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య నిరాహార దీక్ష, గోవధని నిషేధించాలని కోరుతూ జరుగుతున్న ఆందోళన కొనసాగగలదని సర్వదా భారతీయ గోరక్షా మహాభియాన సమితి నేడు రాత్రి ఇక్కడ నిర్ణయించినది.

ప్రధానిని, కేంద్రహోమ్ మంత్రిని కలుసుకొనే నిమిత్తం ఒక ప్రతినిధి వర్గాన్ని పంపడానికి కూడా సమితి నిశ్చయించింది.

జగద్గురు శ్రీ శంకరాచార్య నిరాహార దీక్ష, గోవధ నిషేధ సమస్యపై చర్చలకోసం ప్రధాన మంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఆహ్వానంపై సమితి సమావేశం నేటి ఉదయం నుండి చర్చ జరిపినది. సమితి అత్యవసర సమావేశానికి హాజరైన వారిలో పార్లమెంటు సభ్యుడు స్వామి రామేశ్వరానంద, స్వామి కరపాత్రజీ, ముని మహేశ్ కుమార్ ఉన్నారు.

మరింత నీరసించిన శంకరాచార్య స్థితి

కటక్ డిసెంబర్ 23 (యుఎన్ ఐ విటిఎ.)

నేటికి 33 రోజుల నుండి నిరాహార దీక్ష జరుపుతున్న జగద్గురు శంకరాచార్య అత్యంత నీరసంగా ఉన్నందువల్ల శయ్యపై నుండి కదలలేని స్థితిలో ఉన్నారని ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఆయన నాడి మరింత బలహీనమైందని ఆయన దేహస్థితి నిన్న టికంటె నీరసించిపోయిందని ఈ సమాచారం తెలుపుతున్నది.

శ్రీ శంకరాచార్యను ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన ఒక డాక్టరు పరీక్షించారు ఆయన ఇప్పటివరకు 24 పౌండ్ల బరువు కోల్పోయారు.

శ్రీ శంకరాచార్యనిన్నరాత్రి రెండు గంటలసేపు మాత్రమే నిద్రపోయారు. ఆయన అతిశక్తంతోనిత్యపూజాదికాలను నిర్వర్తించారు. కండరాలలో నొప్పిగా ఉందని కూడా ఆయన చెప్పారు.

ఆయన కుమారుడు 'కుమార్' ఇతర కుటుంబ సభ్యులు నిన్న ఇక్కడికి వచ్చారు. వీరుకిప్పుడు "గోవర్ధనపీఠం" లోనే ఉన్నారు.

తలసరి రేషన్‌లో 8వ వంతు తగ్గించడానికి ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (యు. ఎన్. ఐ.)

చట్టబద్ధమైన రేషనింగ్ అమలులో ఉన్న ప్రాంతాలలో తలసరి కోటాను ఎనిమిదవ వంతు తగ్గించాలని ప్రభుత్వం నిశ్చయించినది.

ఇంతవరకు మనిషికి వారానికి ఇస్తున్న రెండు కిలోలను ఇప్పుడు ఒకకిలో 750 గ్రాములకు తగ్గిస్తారు.

అనధికార రేషనింగ్ జరుగుతున్న ప్రాంతాలలో ఉన్న ప్రాంతాలలో గూడా రేషన్‌ను తగ్గించే అవకాశాలను గురించి రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలిస్తాయి.

అలా రేషన్‌ను తగ్గించడం వల్ల వారానికి 20 వేల టన్నుల ఆహార ధాన్యాలను మిగల్చవచ్చని అధికార ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

రేషన్ తగ్గింపును గోధుమకు వర్తింపజేయాలా వద్దా అనికి వర్తింపజేయాలా లేక విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిస్తాయి.

శ్రామికులకు ఇచ్చే ఎక్కువ రేషన్‌కు కోతను వర్తింపజేయడంలేదని అధికార ప్రతినిధి వెల్లడించారు.

బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో కరువు బాధితుల కడగండ్లను ఇతర రాష్ట్రాల వారు కూడా పంచుకునేటట్టు చేయడం కోసం రేషన్ తగ్గింపునకు, పొదుపుచర్యలకు ప్రభుత్వం నిర్ణయాన్ని గైకొన్నది.

కరువు ప్రాంతాలకు ఇతోధికంగా ధాన్యంసరఫరా చేయడంకోసంగైకొన్న ఈచర్య (రేషన్ తగ్గింపు) శాశ్వతమైనది మాత్రమేనని అంటున్నారు.

విందులు వినోదాల సందర్భంలో దుబారాను నివారించడానికి అధికారులే జారీచేసిన ఉత్తర్వులను కఠినంగా అమలు జరపాలని రాష్ట్రప్రభుత్వాలను కేంద్రం కోరినది. సర్వత్రా ఒకేవర్ధతిని పాటించేటట్టు విందులను పరిమితంచేసే ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వాలు సవరిస్తాయి.

బీహార్‌లో ఇచ్చేరేషనుకు, ఇతర ప్రాంతాలలో రేషనుకు వ్యత్యాసాన్ని తొలగించే విషయమై విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ బీహార్‌లో పరిస్థితులు మెరుగుపడగానే రేషన్‌ను పెంచగలమని అధికార ప్రతినిధి తెలియజేశారు.

దేశంలో ప్రస్తుతం ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు, హైదరాబాద్, కాన్పూర్, కోయంబత్తూర్, నాగపూర్, షోలాపూర్, విశాఖపట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగ్ అమలులో ఉన్నది.

"బఫె" పార్టీలలో అన్నం లేకుండా చేసే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

సహాయక సంస్థ ఏర్పాటుకురస్క్ సూచన

వాషింగ్టన్, డిసెంబర్ 22

భారతదేశంలో ఆహారధాన్యాల కొరతను నివారించడంలో తోడ్పడటానికి కొన్ని దేశాల బృందాన్నొకదాన్ని ఏర్పాటుచేయాలని రస్క్ సూచించారు.

నిన్న ఇక్కడజరిగిన పత్రికావిలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ భారత దేశానికి ఆహారధాన్యాలను సరఫరా చేయడంలో అంతర్జాతీయ సహకారంకోసం ఆయన విజ్ఞప్తి చేశారు.

"ఇతర దేశాలకుకూడా సంబంధంకల అంతర్జాతీయ సమస్యఇది" అని ఆయన అన్నారు.

వచ్చే దశాబ్దంలో ఇప్పుడు ఆహార సహాయం తీసుకుంటున్న దేశాలతో పాటు ఆహారసహాయం ఇస్తున్న దేశాలలోనైతం కొరతపరిస్థితులు ఏర్పడగలవని, అందుచేత ఈ అవాంతరాన్ని నివారించడానికి సమన్వయిత కృషి అవసరమని రస్క్ అన్నారు.

ఈ విషయంపై అమెరికా ప్రభుత్వం వివిధ అంతర్జాతీయ సంస్థలకు, కొన్ని దేశాలకు వ్రాసినది. ఈ సమస్యను ఎదుర్కొనానికి కొన్ని దేశాలతో ఒక బృందాన్ని ఏర్పాటుచేయడం అవసరమన్నది వారి దృఢమైన అభిప్రాయంఅని రస్క్ అన్నారు.

చండీగఢ్‌పై నిర్ణయాన్ని ప్రకటిస్తే దీక్షా విరమణకు ఫతేసింగ్ సంసిద్ధత

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (యు.ఎన్.ఐ)

చండీగఢ్‌ను పంజాబ్‌కు ఇవ్వడానికి అంగీకరించినట్టు కేంద్రం ప్రకటన డిసెంబర్ 27వ తేదీన ఆత్మాహుతి చేసుకున్న జయత్నాన్ని విరమించడానికి సంత్ ఫతేసింగ్ సంసిద్ధత తెలియజేశారు.

ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన కొందరు నేతల ప్రతినిధి వర్గంతో మాట్లాడుతూ ఫతేసింగ్ పై విషయం చెప్పారు.

మిగతా వ్యవహారాలను పరిష్కరించే బాధ్యతను నిష్పాక్షికంగా వ్యవహరించగల ఒక ప్రముఖ వ్యక్తి అధ్యక్షతన ఏర్పడిన కమిషన్‌కు అప్పగించితే అట్టి ఏర్పాటు తనకు సమ్మతమేనని కూడా సంత్ తెలియజేశారు.

చండీగఢ్‌ను గురించి మట్టుకు తక్షణమే ప్రకటన జరగాలని అయన కోరుతున్నారు.

ఫతేసింగ్ అత్మార్పణ ప్రయత్నాన్ని విరమింప చేయటానికిగాను ఇంకా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

వివిధరాజకీయ పక్షాలు, ప్రముఖులు ఉద్యమం విరమించవలసిందిగా సంత్‌కువిజ్ఞప్తులు పంపిస్తున్నారు. ఐతే చండీగఢ్ విషయంలో మట్టుకు ఎట్టిమార్పులేదు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మాత్రం ఒకలేఖలో దీక్షవిరమించమని సంత్‌కు విజ్ఞప్తి చేశారు.

ఫతేసింగ్ కంటె 2వరోజుముందు ఆత్మాహుతి చేయదలచుకున్న సంత్ అనుయాయులు ఆరుగురు తమనిర్ణయంలోమార్పులేదనికేంద్రప్రకటించారు.

కాంగ్రెస్‌తో మీనన్ తెగతెంపులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి. టి. ఐ.)

మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడుకాంగ్రెస్ నుండిరాజీనామా చేసి, పార్టీతో 35సంవత్సరాల సంబంధాలను తెగ తెంపులు చేసుకున్నారు.

పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇస్తున్నట్టు శ్రీ మీనన్ ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మప్రకాశ్‌కు వ్రాసారు.

తానుగైకొన్న "క్లిష్టమైన" నిర్ణయాన్ని గురించి శ్రీ మీనన్ ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షునికి గూడా తెలియచేసారు.

డిసెంబర్ 29న శ్రీ మీనన్ బొంబాయి బహిరంగసభలో ప్రసంగిస్తారు, తనభవిష్యత్ కార్యక్రమాన్ని గురించి ఆయనసభలో ప్రకటించడం సంభవం.

"ఎన్నోవిషయాలు" ఒకదానితోకటితోడై తన రాజీనామాకు దారితీసినట్టు శ్రీ మీనన్ వివరించారు. ఐతే కాంగ్రెస్‌లోఎవరిమీదా తనకువగగాని, ద్వేషంగాని లేదని ఆయన అన్నారు.

ఇంటివద్ద పత్రికా ప్రతినిధులతో శ్రీ మీనన్ సరదాగా మాట్లాడారు. రాజీనామాకు ఇద్దమితమైన కారణాలుగాని భవిష్యత్ కార్యక్రమాన్ని గాని ఆయన చెప్పలేదు.

ముందుగా తన నియోజక వర్గ ప్రజలకు, సభ్యుడనైనందు వల్ల ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి చెప్పదలచుకున్నది చెప్పడం తన బాధ్యత అని శ్రీ మీనన్ అన్నారు.

విలేకరులు పదేపదే ప్రశ్నించడంగా "ఆ విషయంనేనేమీ మాట్లాడను. కాంగ్రెస్ నుండి ఈ రోజే వైదొలగి వచ్చాను. భవిష్యత్తును గురించి నేనింకా ఆలోచించుకోనవలసి ఉన్నది" అని ఆయనచెప్పారు.

మరో పార్టీలో చేరడంగాని, కొత్త పార్టీని స్థాపించడం గాని చేయబోనని శ్రీ మీనన్ స్పష్టం చేసారు.

కొద్దిరోజుల క్రితంతాము ఉభయులు కలుసుకొని మాట్లాడిన సందర్భాన్ని గురించి, శ్రీ బ్రహ్మ ప్రకాశ్‌కు వ్రాసిన లేఖను శ్రీ మీనన్ ప్రస్తావించారు. పార్టి నుండిరాజీనామాచేయదలచినట్టుశ్రీ మీనన్ అప్పుడు శ్రీ బ్రహ్మప్రకాశ్‌కు తెలియచేశారు. ఐతేపార్టీనుండి రాజీనామా చేయవద్దని, ఢిల్లీలోసహా మరేనియోజకవర్గంనుండయినా పోటీ చేయవలసిందనీ శ్రీ మీనన్‌కు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, శ్రీ బ్రహ్మప్రకాశ్ తూడా సలహాఇచ్చారు.

శ్రీ మీనన్ లేఖను ఈ నెల 24న సమావేశం కానున్న ఢిల్లీ పి. సి. సి. సమావేశానికి సమర్పిస్తానని శ్రీ బ్రహ్మప్రకాశ్ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

కామరాజ్ సలహా

కాంగ్రెస్ నుండి రాజీనామా చేయవద్దని శ్రీ మీనన్‌కు సలహా ఇచ్చానని, ఇక అతర్వాత ఆయన ఇష్టమని శ్రీ కామరాజ్ పత్రికా విలేకరులతో అన్నారు.

శ్రీ మీనన్ రేపు విమానంలో బొంబాయి వెడుతున్నారు. మరునటి రోజే ఆయన తిరిగి వస్తారు.

తిరిగి ఈనెల29న ఆయన బొంబాయి వెడతారు.

(బొంబాయిలో రేపు రైల్వేమంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ కుమారుని వివాహం జరుగనున్నందున శ్రీ మీనన్ అక్కడికి వెడుతున్నట్టు ఢిల్లి నుండి యు. ఎస్. ఐ వార్త)

ఖేర్ వ్యాఖ్య

బొంబాయి, కాంగ్రెస్ అధికార అధ్యక్షుడికి వ్యతిరేకంగా పోటీచేసేటట్టు శ్రీ మీనన్‌ను ఒప్పించడంలో కమ్యూనిస్టు అనుకూల శక్తులు విజయం సాధించాయని రాజీనామా వార్తలపై వ్యాఖ్యానిస్తు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. జి. ఖేర్ అన్నారు.

కాంగ్రెస్ నుండి రాజీనామాచేయడం శ్రీమీనన్ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తారనడానికిమాచనఅని శ్రీఖేర్ అన్నారు.

అర్థం మారిన సోషలిజం

బొంబాయి సమావేశంలో పాటిల్ ప్రసంగం

బొంబాయి, డిసెంబర్ 22 (పి. టి. ఐ)

ఒక శతాబ్దానికి పూర్వం ప్రారంభమై ప్రస్తుత పరిస్థితులలో ఆచరణ సాధ్యమైన ఏదో ఒక ఆశయానికో, వాదానికో మన దేశంలోని వారు కట్టుబడి ఉండాలనడం "అవివేకం" అని రైల్వే శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు అన్నారు.

118 సంవత్సరాల క్రితం కార్ల్ మార్క్స్ నిర్వచించిన సోషలిజం, పెట్టుబడి దారీ విధానాల మూలార్థం నేడు మారిపోయింది. నన్ను 'పెట్టుబడిదారు' పెట్టుబడి దారుల మిత్రుడు, మితవాది మొదలైన పేర్లతో పిలిచేవారు. ఈ పదాలను ప్రస్తుత పరిస్థితులలోనూ అర్థాల గురించి ఆలోచించడంలేదు" అని శ్రీ పాటిల్ అన్నారు.

వేలాది మందితో నడిచే ఉత్పాదక సంస్థలలో ప్రమాదాలు, నష్టాలు సంభవించే అవకాశంఉన్నా తన వద్దనున్న ఆశేష ధనరాశిని పెట్టుబడిపెట్టే వ్యక్తి మార్క్స్ నిర్వచించిన పెట్టుబడిదారుకాడని, ఏటువంటి బరువు బాధ్యతలు లేకుండా, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తన వద్దగల ధనాన్ని వడ్డీకి ఇచ్చుకొనే వారికే ఈ పదం అన్వయిస్తుందని శ్రీ పాటిల్ అన్నారు.

భారత ఇంజనీరింగ్ సంస్థ పశ్చిమ ప్రాంతం వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ పై విధంగాఅన్నారు

అండమాన్, నికోబార్ దీవులలో గోవధ నిషేధం అమలు

న్యూఢిల్లీ డిసెంబర్ 23 (పి. టి. ఐ.)

ఉత్తర ప్రదేశ్ (గోవధ నిరోధక) చట్టాన్ని మరొకకేంద్ర పాలితప్రాంతం అండమాన్, నికోబార్ దీవులకుకూడా వర్తింప జేయాలని కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

ఈ చట్టంలో పేర్కొన్న విధంగా కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, చండీగఢ్, నగర్ హవేలీలలో గోవధను నిషేధించాలనిఇటీవలనే నిర్ణయించారు

పంచాంగం

శనివారం, డిసెంబర్ 24

స్వస్తి శ్రీ చాంద్రమాన పరాభవ నామ సంవత్సర మార్గశిరశుక్ల ద్వాదశి రాత్రి గం 12-రనిల వరకు తదుపరి త్రయోదశి భరణి ఉదయం గం11-50 నిల వరకు తిరిగి సౌమ్య తృతీక వర్జ్యం రాత్రి గం 12-27 లనుండి గం2-08 నిల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము. ఉదయము ప్రయాణము లలో ఉద్యోగ ప్రయత్నములలో స్పెక్యులేషన్‌లో గృహ వసతియందు మార్పులకూ, వ్యాపారసంబంధ విషయములకూ క్రీడారంగ సంబంధ విషయములకూ అనుకూలము కాదు.

మధ్యాహ్న పాయంసమయముల వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ ఉద్యోగములకూ, ప్రయాణములకూ బంధుమిత్రులనుండి సహాయాపేక్షకూ, స్పెక్యులేషన్‌కూ శుభము కాదు.

వ్యాపారరంగం:- వెండి బంగారములు యథాతథముగా నుండును, నూనెలు నూనెగింజలు, ప్రత్తి, జనపనారస్టాకులు. పేర్లధరలతగ్గును.

ఆంధ్రభూమి

శనివారం, 24 డిసెంబర్ 66

శాంతి సాధ్యమా?

శాంతి సుహృద్భావాల అవశ్యకత గురించి ప్రతి ఒక్కరు పదే పదే జ్ఞాపకం చేస్తూ ఉంటారు కాని ఈ శాంతి సుహృద్భావాలు ఇప్పటికీ గగనపుష్పాలుగానే ఉన్నవి.

మకావో దీవులనుండి వెంటనే నిష్క్రమించాలని పోర్చుగీసు పాలకులకు చైనా హెచ్చరిక చేసినది. మకావోలోని చైనా వారి ప్రతినిధుల కోర్కెలను అంగీకరించి వెంటనే అమలు పరచాలని చైనా కోరినది క్వాంగ్ టుంగ్ రాష్ట్ర కౌన్సిల్ ఈ హెచ్చరిక చేసినదని చెప్పినప్పటికి వాస్తవానికి చైనాయే ఈ హెచ్చరిక చేసినది. ఎక్కడో దూరాన ఉన్న పోర్చుగీసువారు మకావో దీవులను కాపాడుకోలేరు. ఎట్టి రక్తపాతం లేకుండా మకావోను స్వాధీనం చేసుకోవచ్చునని చైనా ఆశిస్తున్నది.

దీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతున్నందువల్ల వియత్నామ్ మరుభూమిగా మారుతున్నది క్రిస్మస్ పండుగ సందర్భంలో పోరాటాన్ని విరమించాలన్న ప్రతిపాదనను వియత్కాంగ్ అంగీకరించకపోవచ్చు చైనా వారికి మతమే లేదు. వారు తమ మతాన్నీ దేవునిపట్ల వారికిగల విశ్వాసాలనూ ఏనాడో భూస్థాపితంచేసారు. ప్రపంచంలో శాంతి నెలకొనాల్సిన ఆవశ్యకతను వారు ఇంకా గుర్తించ లేదు.

చైనావారి ఆదేశంపై ఉత్తరకొరియా ఇటీవల ఉత్తర వియత్నామ్‌కు యుద్ధ విమానాలు, విమాననిబ్బందిని పంపినది. స్వయంగా ఎట్టి నిర్ణయం గైకొనే స్వేచ్ఛ లేకపోవడంతో హానోయ్ ఎంతో నిస్సహాయ స్థితిలో ఉన్నది. ఈలోగా సైగాన్‌లో రాజ్యాంగ నిర్ణయ సభ కొత్త రాజ్యాంగం ముసాయిదా రూపొందిస్తున్నది. అమెరికా యుద్ధ విమానాలు బాంబులవర్షం కురిపిస్తూ హానోయ్‌పై చావుదెబ్బ కొడుతున్నవి.

పోరు మొదలైన రోజు నుండి ఆప్పటివరకు వియత్నామ్‌లో అదనుగా అమాయక ప్రజలు శిశువులు, స్త్రీలు, వృద్ధులు బలియైనారు. అతుల ఆస్తులతో నివాస గృహాలు [illegible] ప్రజలు. [illegible] వాటిల్లినది. నిర్విరామంగా పోరు సాగుతున్నందున శిథిలమయిన గృహాలను పునర్నిర్మించుకోవడానికి కూడా వ్యవధి లేదు. సర్వత్రా విషాదమే ఘోలు అలముకున్నవి.

వియత్నామ్ యుద్ధంలో జోక్యం చేసుకున్నదని రష్యాను చైనా విమర్శిస్తున్నది. సైన్యాలను పంపి యుద్ధం చేస్తున్నదని అమెరికాపై రష్యా ఆరోపణ చేస్తున్నది. అమెరికా దురాక్రమణకు పూనుకున్నదని ఆరోపిస్తున్నారు. అమెరికా ఒకవైపు శాంతిని కోరుతున్నట్టు చెబుతూనే మరొకవైపు యుద్ధాన్ని తీవ్రతరం చేస్తున్నదని రష్యా ప్రధాని కొసిగిన్ ఆరోపించారు. వియత్నామ్‌లో అమెరికా సేనల సంఖ్య పెంచినమాట వాస్తవమే. అమెరికా మిత్రదేశాలుకూడా అదనపు బలాలను పంపినవి. క్రిస్మస్ సందర్భంలో వియత్నామ్‌కు అదనంగా సేనలను పంపుతూ ఉన్నట్టు ఆస్ట్రేలియా ప్రకటించినది.

బ్రిటన్‌తో తెగతెంపులు చేసుకోవడంతో రొడీషియా రిపబ్లిక్‌గా అవతరించినదని ప్రధాని ఇయాన్ స్మిత్ వాదిస్తున్నారు. బ్రిటన్‌తో చర్చలు కొనసాగించడానికి నిరాకరించడమేగాక శ్వేత జాతి పాలనా విధానం ధ్రువీకరణకై రెఫరెండం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. స్మిత్ ప్రభుత్వం అక్రమ పరిపాలనను అంత మొందింపజేయడానికి అవసరమైతే బలప్రయోగానికి పూనుకోదలచినట్టు బ్రిటన్ హెచ్చరించినది.

ఇండోనీసియా అంతరంగిక పరిస్థితి క్లిష్టతరమౌతున్నది. కమ్యూనిస్టులు మిలాఖతైన కారణాన సుకర్ణోను సైనిక న్యాయస్థానంలో విచారించాలని విద్యార్థులు కోరుతున్నందున సుకర్ణో నివాస భవనం చుట్టూ సైనికుల కాపలా ఏర్పాటు చేసారు. మాజీ ప్రధానికి మరణదండన విధించారు. సుకర్ణోకు అనుకూలమైన శక్తులేవైనా తలెత్తిన పక్షంలో విద్యార్థులు తిరిగి విజృంభించే ప్రమాదం కలదు. ఈ పరిస్థితులలో తిరిగి అంతఃకలహాలు తప్పవు.

నేపాల్ రాజు ఇటీవల మన దేశానికి పెక్కుసార్లు వచ్చారు. మన ప్రధానితో మైత్రీపూర్వకమైన చర్చలు జరిపారు. అయినప్పటికీ ఆర్థిక సహాయంకోసం చైనాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. నేపాల్ అభివృద్ధికై చైనా వద్దనుండి 70 లక్షల పౌన్లమేరకు ఆర్థిక సహాయం స్వీకరిస్తూ ఒప్పందం కుదుర్చుకున్నారు.

చైనా రాయబారి ఈ ఒప్పందంపైసంతకంచేస్తూతమ దేశంలో సాగుతూ ఉన్న "సాంస్కృతిక మహావిప్లవం" గురించి ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా సాగుతూ ఉన్న ప్రజా పోరాటాలకు తోడ్పడే నిమిత్తమై వర్ధమాన రాజ్యాలకు అవసరమైన సహాయం అందివ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ఈ సహాయం [illegible] మేమిటో వారే వివరించవలసిన అగత్యంలేదు.

మన దేశంలో ఎక్కడా శాంతిలేదు. నాగా విద్రోహులు విజృంభిస్తున్నారు. వారి దుశ్చర్యలను అరికట్టడానికై భారత సైన్యం అప్రమత్తంగా చర్యలు గైకొంటున్నది. నాగా విద్రోహుల సంఖ్య అనుదినం పెరుగుతున్నది. కొండతెగల వారు ఈవిద్రోహుల దళాలలో చేరుతున్నారు. మిజోలుకూడా నాగా విద్రోహులతో చేతులు కలిపారు. పాకిస్తాన్ మనకు తలనొప్పిగా తయారైనది. సరిహద్దులో అన్ని రంగాలలో పాకిస్తాన్ తన సేనలునిలిపి మన ఓపికను పరీక్షిస్తున్నది. మన పాలకులకు మనశ్శాంతి లేదు. ఇటూ బయటాకూడా పెక్కు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒకరు ఒకలక్ష్యం కోసం నిరాహారదీక్ష ప్రారంభిస్తే మరొకరు ఇందుకు వ్యతిరేకంగా ప్రాయోపవేశానికి పూనుకుంటున్నారు. నిరాహారదీక్షకు పూనుకునేవారి సంఖ్యకు అంతులేదు. బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో కరువు రక్కసి విలయతాండవం చేస్తున్నది. కరువు బాధితులకు ఆహారం సంపాదించడమెలాగన్నదే నేటి సమస్య.

సుల్తాన్ బజార్ పాఠశాలలో స్వపరిపాలన దినం

హైదరాబాద్, డిసెంబర్ 23

సుల్తాన్‌బజార్ ఉన్నత పాఠశాలలో గత బుధవారంనాడు విద్యార్థుల స్వపరిపాలనదినం జరిపారు.

ఉస్మానియా యూనివర్సిటీసాంఘిక శాస్త్రాల శాఖాధ్యక్షుడు ప్రొఫెసర్ గౌతమ్‌మాధుర్ లోక్‌సభసభ్యుడు బి. యస్. మేల్కోటే, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ భోజ్‌రెడ్డి ప్రభృతులు పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఈ పాఠశాలను నిర్వహించిన తీరును ప్రశంసించారు.

మేడిచల్ పంచాయతీ ఉపసర్పంచ్

మేడిచల్, డిసెంబర్ 23

ఇదివరలో మేడిచల్ గ్రామ పంచాయతీ ఉపసర్ పంచుగాఉన్న సి. మల్లేశం సర్ పంచుగా, ఎన్నికైయినందున ఆఖాళీలో ఈనెల 23వతేదీన శ్రీ డి.కేశారి ఉపసర్ పంచుగా ఎన్నికయ్యారు.

ఉత్తర వియత్నామ్‌కు 32 కోట్ల రూబుళ్ళు రష్యా ఆర్థికసహాయం

మాస్కో, డిసెంబర్ 23 (టాస్)

1955 మొదలుకొని సోవియట్ దేశం వియత్‌నామ్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌తో అనేక ఒడంబడికలు చేసుకొన్నది. వాటి ననుసరించి సోవియట్ దేశం, ఆర్థిక, సాంస్కృతిక, పైజ్ఞానికరంగాల అభివృద్ధికి, రక్షణపాటవం పెంచుకోవడానికి వియత్‌నామ్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌కు సర్వతోముఖ సహాయం చేసింది.

1955-64 మధ్య సోవియట్ దేశం 820 మిలియన్ల రూబుళ్ళ మొత్తం విలువచేసే సహాయం చేసింది. ఇందులో 94.5 మిలియన్ల రూబుళ్ళు ఉచితమైన గ్రాంటులుగా యివ్వబడ్డాయి. 1965లో సోవియట్ ప్రభుత్వం ఇటీవల యిచ్చిన రుణాల చల్లింపు పరిమితిని పెంచడానికి అంగీకరించింది. వడ్డీ మొత్తాన్ని రద్దు చేయడానికి గూడా ఒప్పుకొన్నది.

సోవియట్ నిర్మాణాన్ని కొనసాగిస్తూ ఉండడానికి, అమెరికా దురాక్రమణను తిప్పికొట్టడానికి దోహదం చేసేందుకు వియత్‌నామ్ ప్రజా రిపబ్లిక్ కు అదనపు సహాయం యివ్వడానికి సోవియట్ దేశం 1965 జూలైలో కొత్త ఒడంబడికలు కూడా చేసుకొన్నది

ఇంజినీర్లకూ, సాంకేతిక నిపుణులకూ శిక్షణయిచ్చి సహాయపడేందుకు సోవియట్ దేశం వియత్‌నామ్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ కు అనుభవజ్ఞులైన ప్రవీణులను పంపుతున్నది. 1955-1965 మధ్య 2,500 సోవియట్ ప్రవీణులు వియత్‌నామ్‌కు వెళ్ళివచ్చారు.

ప్రస్తుతం అనేకమంది సోవియట్ ప్రవీణులు వియత్‌నామ్‌లో వున్నారు. 1955-1965 మధ్య 146 యంత్రాగారాలు, ప్రాజెక్టుల నిర్మాణానికి వియత్‌నామ్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌కు సహాయం చేయడానికి సోవియట్ దేశం ఒప్పుకొన్నది. ఆ ప్రాజెక్టులు, యంత్రాగారాల్లో అనేకవాటిలో అప్పుడే పని ప్రారంభమయింది.

సోవియట్ సాంకేతిక సహాయంతో నిర్మింపబడిన యంత్రాగారాలు వియత్‌నామ్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ ఆర్థిక రంగంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. 1964 లో యీ యంత్రాగారాలు దేశంయొక్క మొత్తం ఉత్పత్తిలో 90 శాతానికి; గనులనుండి జయటికి తీయబడిన దిన్నులో 80 శాతానికి కారణభూతమయ్యాయి.

అధ్యక్షుడు హోచిమిన్ ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో మాట్లాడుతూ నిస్వార్థసహాయం చేస్తున్నందుకు సోవియట్ ప్రభుత్వానికీ, సోవియట్ ప్రవీణులకూ కృతజ్ఞతలు తెలియజేశారు.

కరీంనగర్‌లో హిందీ ఉపాధ్యాయ సెమినార్

కరీంనగర్, డిసెంబర్ 23

ఈనెల15వ తేదీనుండి19వ తేదివరకు అదిలాబాద్ జిల్లాలకుచెందిన హైస్కూళ్లలో పని చేసే హిందీ ఉపాధ్యాయులకై ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన హిందీ ఉపాధ్యాయ సెమినారుకు వరంగల్లు గవర్నమెంటు ట్రైనింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీమతి శారదాబాయి వెంకటస్వామి ప్రారంభోత్సవం కావించారు. కరీంనగర్ గవర్నమెంటు ఆర్ట్సు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఐ. వి. చలపతిరావు సభకుఅధ్యక్షతవహించారు. కోఆర్డినేటరు శ్రీ వెంకటరమణ స్వాగతం చెప్పి ఐదు రోజులపాటు శాముకూడా వుండి సెమినారును జయప్రదం కావించారు. శ్రీ డి. లక్ష్మణరావు సెమినారుకు అధ్యక్షత వహించారు

హిందీయేతర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సామాన్యంగా వ్రాసే తప్పులను, శబ్దపట్టికలను, పాఠ్యపుస్తకాలను గురించి ప్రధానంగా చర్చించి వాటిని పరిష్కరించేందుకు కొన్ని సూచనలు రూపొందించడం యీసెమినార్ లోని విశేషం. ఈసూచనలను మిగతా హిందీ ఉపాధ్యాయులందరికీ పంపాలని నిర్ణయించారు. శ్రీ బి. సుబ్రహ్మణ్యం, బి. తిరుపతిరెడ్డి, రాధాకృష్ణమూర్తి, టి. వి. సుబ్బారావు వివిధ పాఠ్యవిషయాలపై సెమినార్ లో ఉపన్యసించారు.

19వతేదీ సాయంత్రం ముగింపునకు స్వామి రామానందతీర్థ అధ్యక్షత వహించారు. ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ బి. గౌతమరావు స్వాగతం చెప్పారు. తెలంగాణా హిందీ అధికారి జరు శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి ప్రముఖుల పరిచయం కావించి సెమినార్ లక్ష్యాలను వివరించారు. సెమినార్ లో జరిగిన కార్యక్రమాన్ని శ్రీ డి. లక్ష్మణరావు వివరీకరించిన తరువాత స్వామి రామానందతీర్థ మాట్లాడుతూ సమాజంలో హిందీ ఉపాధ్యాయుల పాత్రను, వారికర్తవ్యాలను గురించి చెప్పి ఈనాడు దేశంలో వాలుగు చెరగుల జరుగుతున్న హింసాకాండను ఖండించి, ఇట్టి దౌర్జన్య చర్యలవల్ల ప్రజాస్వామ్యం తప్పక దెబ్బతిన గలదని, స్వాతంత్ర్యరక్షణ ప్రజాస్వామ్య పరిపోషణ కొరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో శ్రమించి పనిచేయవలసి యున్నదని, ప్రతివ్యక్తి ఆత్మ నిరీక్షణ చేసుకొని మంచి నడతను అలవర్చుకొనకపోతే యీ దేశం పూర్తిగా దెబ్బతింటుందని హెచ్చరించారు. జాతీయ సమైక్యతకై హిందీ భాషా ప్రచారం జరుగుతూందని ప్రాంతీయ భాషల సహాయంతో హిందీ భాషాభివృద్ధి జరగడం అవసరమని కూడా అన్నారు. కరీంనగర్ జిల్లా టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ బి. తిరుపతిరెడ్డి ఆహ్వానసంఘ పక్షాన ధన్యవాదాలు సమర్పించారు. జాతీయ గీతాలాపనతో సెమినార్ జయప్రదంగా ముగిసింది.

మొగడంపల్లి గ్రామంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు

జహీరాబాదు, డిసెంబర్ 23

మెదక్ జిల్లా జహీరాబాదు తాలుకా మొగడంపల్లి గ్రామములో ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యుల ఆధ్వర్యములో "కుటుంబనియంత్రణ" పక్షోత్సవాలు జరిగినాయి.

ఆహార సమస్యను పరిష్కరించుటకై జనాభాను పరిమితము చేయుటకు కుటుంబనియంత్రణ విధానములద్వారా సాధింపవచ్చునని ప్రసంగించారు.

లైబ్రరీసైన్సు సర్టిఫికేట్ కోర్సు పరీక్ష ఫలితాలు

విజయవాడ డిసెంబర్ 23

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం వారు విజయవాడలో నిర్వహించిన గ్రంథాలయ శిక్షణాలయంలో గ్రంథాలయ సర్టిఫికేట్ కోర్సు పూర్తిచేసి నవంబరు 1966లో జరిగిన పరీక్షలలో యీ దిగువవారు ఉత్తీర్ణులైరి.

ప్రథమశ్రేణి:- 4. 8. 9. 10. 11. 12. 14. 16. 17. 19. 20. 22. 28. 32. 40. 43 44 46.

ద్వితియ శ్రేణి:- 1. 3 6. 7. 13. 15. 18. 23. 24. 25. 26. 27. 30. 33. 34. 35. 36. 37. 39. 41. 42 45.

తృతియ శ్రేణి:-2, 21, 38,47.

ఉపాధ్యాయులకు విద్యార్హతలనుబట్టి వేతనాలు

ప్రభుత్వానికి రాష్ట్రసంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 23

విద్యార్హతలనుబట్టి ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వాలని పేకమిషన్, కేంద్ర విద్యాకమిషన్ సిఫారసులను సంపూర్ణంగా అమలుజరపాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరావు నేడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

పేకమిషన్ సిఫారసులను ప్రభుత్వం పాటించలేదని సెకండరీగ్రేడ్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులను ఎలిమెంటరీ గ్రేడ్ స్కేళ్ళపై నియమించారని శ్రీ సత్యనారాయణరావు జారీచేసిన ప్రకటనలో తెలియజేసారని అయితే ఒప్పుడు ఈవిధంగా ఎలిమెంటరీ గ్రేడ్ స్కేళ్ళపై నియమించబడిన సెకండరీ గ్రేడ్ శిక్షణపొందిన ఉపాధ్యాయులందరికీ సెకండరీగ్రేడ్ స్కేలు ఇవ్వడానికి అంగీకరమని రాష్ట్రప్రభుత్వం ఈ నెల 12వ తేదీన ఉత్తర్వు (జి. వో యం. యస్. నెం. 3042) జారీచేసినదని శ్రీ సత్యనారాయణరావు ఈ ప్రకటనలో తెలియజేసారు.

మిగతా అన్ని గ్రేడ్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ, వారి విద్యార్హతలనుబట్టి వేతనాలస్కేళ్ళు ఇవ్వడానికి అంగీకరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు.

దంపుడు బియ్యంపై అమ్మకంపన్ను రద్దుకు విజ్ఞప్తి

హైద్రాబాద్, డిసెంబర్ 23

దంపుడు బియ్యం పారిశ్రామిక సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం ఆదివల ఇక్కడ భాదిబోర్డు కార్యాలయములో జరిగినది.

సంఘాధ్యక్షులు నారాయణప్ప అధ్యక్షతవహించారు. ఖాదీ కమిషన్ ప్రాంతీయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ పా ఈ సమావేశాన్ని ప్రారంభించారు.

దంపుడుబియ్యం విక్రయంపై వసూలు చేస్తున్న అమ్మకం పన్నురద్దు చేయాలని ఈ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

చైనా, దక్షిణాఫ్రికా దేశాల మధ్య వాణిజ్యం పది రెట్లు పెరుగుదల

మాస్కో, డిసెంబర్ 23 (టాస్)

జాతి వివిధానానికి వ్యతిరేకులమని చెప్పుకుంటున్నప్పటికీ దక్షిణ ఆఫ్రికా రిపబ్లిక్, రొడీషియాలతో చైనా ప్రజా రిపబ్లిక్ వాణిజ్యం పదిరెట్లు పెరిగిందని సింగపూర్ నుండి వచ్చిన వార్తలు తెలియజేస్తున్నాయి. పాలివా 7 00,000 స్టెర్లింగ్ పౌండ్ల విలువచేసే వాణిజ్యాన్ని చైనా ప్రజా రిపబ్లిక్ దక్షిణ ఆఫ్రికాతో చేస్తున్నదని ప్రవీణులు తెలియజేస్తున్నారు.

1960 లోనే దక్షిణ ఆఫ్రికాతో వ్యాపారం మానివేశామని పెకింగ్ అంటుంది. కాని ఫిటోరియా ప్రచురించిన లెక్కలప్రకారం 1961-68 లోనే దక్షిణ ఆఫ్రికాతో చైనా వాణిజ్యం పదిరెట్లు పెరిగినదని తెలియవస్తున్నది. దక్షిణ ఆఫ్రికా రిపబ్లిక్ చైనా ప్రజారిపబ్లిక్‌కు ఫ్రాన్సుద్వారా మొక్కలొన్నను యెగుమతి చేస్తున్నదనికూడా కనుగొనబడింది. గత సంవత్సరాల్లో చైనాకు రొడీషియా మొక్కలొన్న పెద్దమొత్తాలలో మధ్యవర్తుల ద్వారా అమ్ముడయినది. మధ్యవర్తుల ద్వారా రావడంవల్ల యీ విషయం చైనాకు యెగుమతిగా నమోదు చేయబడ లేదు.

సోవియట్ దేశం, తదితర సోషలిస్టు దేశాలతో చైనా వాణిజ్యం తగ్గిపోతూ వుండగా పాశ్చాత్యదేశాలతో యెక్కువ అవుతున్నది దక్షాలలో భద్రపర్చిన పండ్లనూ, బలియస్సు లోపలధరించే ఉడుపులనూ చైనా పాశ్చాత్య దేశాలకు అతి తక్కువ ధరలకు అమ్ముతున్నది. నిత్య వినియోగ వస్తువులే గాకుండా చైనా బొగ్గు, దుక్కుయినుము, యంత్రాలు, సిమెంటు, ఎక్స్‌కవేటర్లు, డీజిల్ మోటార్లు మొదలైనవాటిని కూడా పాశ్చాత్య దేశాలకు యెగుమతి చేస్తున్నది.

1954లో చైనా మొత్తం వాణిజ్యంలో సోషలిస్టు దేశాలతో జరిగిన వాణిజ్యం 80శాతం. 1964 లో చైనా మొత్తం వాణిజ్యంలో పాశ్చాత్య దేశాలతో జరిగిన వాణిజ్యం 60శాతం.

ప్రస్తుతం ఆస్ట్రేలియా జపాను, కెనడాలు పెకింగ్‌తో పెద్ద వాణిజ్యం చేస్తున్నాయి. బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సులతో వాణిజ్యం పెరుగుతున్నది.

తలమడుగు గ్రామంలో కుటుంబనియంత్రణ ప్రచారోత్సవాలు

అదిలాబాద్, డిసెంబర్ 23

అదిలాబాద్ జిల్లా తలమడుగు గ్రామంలో కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలకు అదిలాబాద్ పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ ఎ. సుందర్శన రెడ్డి గత సోమవారంనాడు ప్రారంభోత్సవం చేసారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ఎం.హనీఫ్ అతిథులకు స్వాగతం చెప్పారు.

9 లక్షల టన్నుల ధాన్యం అదనంగా సరఫరాకు అమెరికా అంగీకారం

వాషింగ్టన్, డిసెంబర్ 23 (రాయిటర్)

లోగడ కుదుర్చుకొన్న ఒప్పందాలకన్న అదనంగా మరిరి.9లక్షల టన్నుల ఆహారధాన్యాలను భారతదేశానికి అమెరికా సరఫరా చేస్తుందని నిన్న ఇక్కడ అధికార ప్రకటన వెలువడింది.

శాంతిరక్షణకై ఆహారసహాయం అనే పథకంక్రింద 1964 లో ఉభయదేశాల మధ్య కుదిరిన ఒప్పందంద్వారా లభించవలసిన సరఫరాలకు అదనంగా ఈ 9లక్షల టన్నులు వారు సరఫరాచేస్తారు. రాబోయే ఖరీదు 5 కోట్ల 30 లక్షల డాలర్లు. రూపాయలలో ఇండియా చెల్లిస్తుందని అమెరికన్ అధికారులువివరించారు.

ఈ 9 లక్షల టన్నులలో సగం గోధుమలు, మిగిలినవి జొన్నలరూపంలో ఉంటాయని అమెరికా వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

అదనంగా 20 లక్షల టన్నులమేరకు ధాన్యం సరఫరా చేయవలసిందని భారతదేశం గత ఆగస్టులోనే అమెరికాను అభ్యర్థించింది. ఈ విషయంలో నిర్ణయంపై జాప్యం జరుగుతూ రావటంతో పర్యవసిత అనిశ్చితపరిస్థితి నిన్నటి ప్రకటనవల్ల తొలగిపోయింది

బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలోని తీవ్ర క్షామాన్ని ఎదుర్కోవటానికై 2 లక్షల టన్నుల గోధుమను రష్యా కానుకగా ఇచ్చినట్లు ఢిల్లీలో ప్రకటన వెలువడిన తర్వాతనే వాషింగ్టన్‌లో అధికార ప్రకటన వెలువడింది.

తాము అదనపు సహాయావసరాలను అంచనా వేయటంలో, రష్యాకానుకను లెక్కలోకి తీసుకోలేదని అమెరికన్ అధికారులు ప్రకటించారు.

రష్యా, ఆస్ట్రేలియా, కెనడాదేశాలు భారతదేశానికి ధాన్యం సరఫరాలు పంపటానికి వాగ్దానం చేయటమే అమెరికా ఇప్పటికైనా ఈ నిర్ణయం గైకొనటానికి ప్రోత్సాహం చేసిందని పరిశీలకులు భావిస్తున్నారు. భారతదేశానికి ఆహారసహాయం విషయంలో మిగిలిన దేశాలు కూడా కొంతవరకు భారం వహించాలని అమెరికా వాదిస్తూ వచ్చింది.

భారతదేశానికి ధాన్యం సరఫరాపై నిర్ణయంలో జరుగుతున్న జాప్యంగురించి స్వదేశంలోనూ, ఏదేశాలలో కూడా అమెరికా ప్రభుత్వంపై విమర్శ చెలరేగింది.

దుకాణాలలో నిర్ణీత సమయంకంటె హెచ్చు కాలంపని

గుమాస్తా సంఘం ఆందోళన

హైదరాబాద్, డిసెంబర్ 23

జంటనగరాలలో దుకాణాలు ప్రభుత్వం నిర్ణయించిన వ్యవధికంటె హెచ్చుకాలం తెరచి సిబ్బందితో ఎక్కువ గంటలు పనిచేయించడంపట్ల నగరగుమాస్తా సంఘం ఆందోళన ప్రకటించినది.

ఈ నెల 19వ తేదీన శ్రీ పి. వాసుదేవ్ అధ్యక్షతన జరిగిన నగరగుమాస్తా సంఘం సమావేశం ఆమోదించిన తీర్మానంలో పై విధంగా ఆందోళన తెలియజేసారు.

హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలలోని దుకాణములు ఉదయం 8-30 లకు తెరచి రాత్రి 10 గంటల వరకు బందుచేయటంలేదని, ప్రభుత్వం వెంటనే పరిశీలన జరిపి తగుచర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేసారు.

ఇందు శ్రీయుతులు డి. వెంకటేశం బి. మహేందర్‌శాస్త్రి, వి. పాండయ్య, బాలప్ప అంజాజీరావు ఘనాశెట్టి, వై. యస్. ఆచార్య ప్రభృతులు ప్రసంగించారు.

మన్నూరు, సుంకిడి గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభం

అదిలాబాద్, డిసెంబర్ 23

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె. వి. నర్సింగరావు ఈ నెల 18 వ తేదీన అదిలాబాద్ జిల్లా మన్నూరు, సుంకిడి గ్రామాలలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం చేసారు.

ఈ సందర్భంలో జరిగిన సభలకు జిల్లాకలెక్టర్ శ్రీ కె. రంగారావు అధ్యక్షతవహించారు. శాసన సభ్యుడు శ్రీ పి. నర్సారెడ్డి శాసన సభ్యుడు శ్రీ విఠల్ రావు ముకస్పీర్ మా. దేవ్ పా. లక్ష్మణరావు సూర్య. సుదర్శనరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

రాష్ట్రగీత మహోత్సవం

హైదరాబాద్, డిసెంబర్ 23

అమరజీవి పొట్టి శ్రీరాములు 14వ వర్ధంతి సందర్భముగా ఈనెల జరిగిన పర్యాటకశాఖ రాష్ట్రగీత మహోత్సవమునకు కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రులు శ్రీ వి. యస్ మూర్తి ప్రారంభోత్సవంచేస్తారు. పలువురు వక్తలు, గాయకులు పాల్గొంటారు. ఈ కార్యక్రమం జూబ్లీహిల్స్‌లోని అమరజీవి శ్రీరాములు భవనంలో జరుగుతుంది.

రాష్ట్రంలో 3 కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్

హైదరాబాద్, డిసెంబర్ 23

గడచిన నవంబరు నెలలో ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రైవేట్ కంపెనీలు మొత్తం 1లక్షల 30 వేల రూపాయలు అధీకృత పెట్టుబడి వనరుతో నమోదయినాయి. ఈ నెలలో శ్రీ వేణుగోపాల లాభాపేక్షలేని లిమిటెడ్ కంపెనీ" తిరిగి నమోదు చేయబడింది. "అశోకా ఎలక్ట్రిక్ సప్లయ్ కార్పొరేషన్ లిమిటెడ్" అన్న కంపెనీ రద్దయింది. మూడు ప్రైవేట్ కంపెనీలు పనిచేయడం మానేశాయని చెప్పి రిజిస్టర్ నుంచి వాటి పేర్లను తొలగించారు.

సమీక్షాకాలంలో, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, రద్దవుతున్న ఒక కంపెనీ స్వతంత్రంగా నియమించిన లిక్విడేటరును తొలగించి, ఆస్థానంలో కోర్టు తరఫున మరో లిక్విడేటర్ ను నియమించింది.రద్దు అవుతున్న ఒక కంపెనీ కాలూకు లిక్విడేటర్ మీదా, నిలందనలు పాటించని ఒక కంపెనీ మీదా దాని కాలూకు అధికారుల మీదా అభియోగాలు దాఖలు చేశారు. రద్దవుతున్న ఒకకంపెనీకాలూకు లిక్విడేటర్ మీద పెట్టబడిన రెండు కేసులు నిలందనలు పాటించని కాలుగు కంపెనీలు, వాటికి సంబంధించిన అధికారుల మీద పెట్టబడిన ఏడు కేసులు, మొత్తం 9 కేసులవిషయంలో వ్యాయస్థానాలుతీర్పు యిచ్చాయి. ఈ కేసులలో మొత్తం 1900 రూపాయలు జుల్మానా విధించబడింది.

నగర, గ్రామ నిర్మాణ సంస్థ ప్రధానాధికారిగా సి.ఎస్.గుప్త నియామకం

న్యూఢిల్లీ, డిసెంబరు 23

నగర, గ్రామ నిర్మాణ సంస్థలో శాస్త్రవేత్త పథక నిర్మాతగా వున్న శ్రీ సి. యస్. గుప్తా అదే సంస్థలో పథకాల ముఖ్యాధికారిగా నియమితులైనారు.

తెన్నేటి విశ్వనాథం వివరణ

(1వ పేజీ తరువాయి)

నివేదిక తయారుచేస్తుంది.

మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీ డి.వి. నరసరాజు యీ పైకోర్టు న్యాయమూర్తుల సంమానికి అధ్యక్షత వహించడానికి అంగీకరించారని శ్రీ విశ్వనాథం చెప్పారు.

జగిత్యాల, వరంగల్, గుంటూరు, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం,పసాసాకొల్లాపూర్‌లలోని స్థానిక న్యాయవాదుల సంఘాలతో తాను సంప్రతించానని, ఈ ప్రదేశాలన్నిటిలోను పోలీసులు అనవసరంగా కాల్పులు జరిపారని, మొత్తం 32 మంది మరణించారని శ్రీ విశ్వనాథం చెప్పారు.

తన పర్యటన అనంతరం, పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలనే తన అభిప్రాయం మరింత దృఢపడినదని శ్రీ విశ్వనాథం అన్నారు.

అఖిలపక్ష కార్యాచరణ సంఘాలు ఉన్న అన్ని పట్టణాలలోను పరిస్థితి అదుపులోనే ఉన్నదని, విజయవాడ, గుంటూ

ఢిల్లీ క్రికెట్ పోటీలో 376 పరుగులకు ప్రధానిజట్టుఆల్ అవుట్

వెస్ట్‌ఇండీస్ జట్టు రెండవ ఇన్నింగ్స్ ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

ప్రధానిజట్టుకు వెస్ట్ ఇండీస్ జట్టుకు మధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలు నేటి మూడవ రోజున వెస్ట్ ఇండీస్ జట్టు రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి రెండువికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. అంతకుముందు ప్రధాని జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 376 పరుగులు సాధించింది. మొదటిఇన్నింగ్స్‌లో వెస్ట్ ఇండీస్‌జట్టు 415 పరుగులు చేసింది

మైసూర్ రాష్ట్రంలో 1600 మంది ఇంజనీర్ల రాజీనా:

బెంగుళూరు డిసెంబర్ 22 (యుఎన్ఐ)

ఉద్యోగస్థితిగతులను మెరుగుపరచాలనే తమ అభ్యర్థనను ప్రభుత్వం నిరాకరించినందుకు నిరసనగా మైసూర్‌లోని సుమారు 1600 మంది జూనియర్ ఇంజనీర్లు నేడు రాజీనామా చేసారు.

మద్రాసు కాంగ్రెసు అభ్యర్థుల జాబితాకు సి. ఇ. సి ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

మద్రాస్ రాష్ట్రానికి కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం నేడు యథాతథంగా ఆమోదించింది.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తమ స్వస్థలమైన విరుధ్‌నగర్ నియోజకవర్గంనుండి రాష్ట్రీయసభ స్థానానికి పోటీచేస్తారు.

జాబితాలో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులేమి చేయలేదు.

రేడియో, టెలివిజన్ కార్యక్రమాలపై రష్యాతో ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

భారతదేశం సోవియట్ యూనియన్ పరస్పరం రేడియో, టెలివిజన్ కార్యక్రమాల ప్రసారం గురించి ఒప్పందం కుదుర్చుకున్నాయి.

రెండు దేశాలమధ్య రేడియో, టెలివిజన్ ప్రతినిధివర్గాల మార్పిడికి కూడా ఒప్పందం కుదిరింది.

భారతదేశం, సోవియట్ యూనియన్‌ల రేడియో టెలివిజన్ సంస్థలలో విదేశీ కార్యక్రమాల విభాగానికి అసౌన్సర్ల నియామకం విషయంలో పరస్పర సహకారం గురించి ఈ ప్రతినిధి వర్గాలు కృషి చేస్తాయి.

సోవియట్ యూనియన్ రేడియో, టెలివిజన్ వ్యవహారాల సంఘం తొలి ఉపాధ్యక్షుడు శ్రీ ఇ. మమెదో ఇటీవల భారతదేశం సందర్శించి రేడియో, సమాచార మంత్రిత్వశాఖ అధికారులతో వివరంగా చర్చలు జరిపారు.

రెండుదేశాలలోని రేడియో శ్రోతలకు టెలివిజన్ ప్రేక్షకులకు రెండు దేశాల చరిత్ర సంస్కృతి, కళలు, ఆర్థిక, వైజ్ఞానిక రంగాల ప్రగతిని తెలియ చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం.

జార్జి ఫెర్నాండెజ్ అరెస్టు

బొంబాయి, డిసెంబర్, 22(యు.కె.ఎస్.ఐ

సెంట్రల్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ సభ అధ్యక్షుడు కార్మికనాయకుడైన జార్జి ఫెర్నాండెజ్‌ను, ఒపాల్ పాకర్‌ను నేడు పోలీసులు అరెస్టు చేశారు.

అమెరికా ధాన్యాల సరఫరా నిలిపివేత "కరువుతో చెలగాటమే"

"న్యూయార్క్ టైమ్స్" పత్రిక సంపాదకీయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (ఎ.ఎఫ్.పి.)

"కరువుతో చెలగాటం" అన్న శీర్షికతో న్యూయార్క్ టైమ్స్ పత్రికగురువారంనాడు ఈవిధంగా సంపాదకీయం వ్రాసింది.

ప్రెసిడెంట్ జాన్సన్ ఆహారధాన్యాల సరఫరాను నిలిపివేసిన ఫలితంగా భారతదేశానికి ఆహార ధాన్యాలు డిసెంబర్ 10వ తేదీన అఖరుసారి వెళ్ళాయి. ఆహార ధాన్యాల సరఫరాను కొన్ని వారాల పాటు నిలిపివేయడంవల్ల భారతదేశంలో కరువు పరిస్థితులు మరింత తీవ్రమై ఫిబ్రవరిలో జనరల్ ఎన్నికలు జరిగే నాటికి ప్రజాందోళనలు పెచ్చు పెరగవచ్చును.

గత వారంలో భారత విదేశాంగ శాఖ మంత్రి మంత్రి డీన్‌రస్క్ వ్యక్తిగతంగా చెప్పినట్టు అదనపు ఆహార ధాన్యాలను విడుదల చేయటానికి ముందు జనవరిలో కాంగ్రెసు ఆమోద ముద్ర పొందాలనేదే ప్రెసిడెంట్ ప్రధానోద్దేశ్యమైతే, భారతదేశానికి ఫిబ్రవరిలో అవసరమైన కొద్ది పాటి ధాన్యాన్ని నిలిపివేయడంలో అర్థంలేదు కరువు ఏర్పడడానికి పూర్వమే జూన్ 9లవ తేదీతో అంతమయ్యే సంవత్సరంలోగా 70 లక్షల టన్ను ఆహార ధాన్యాలు సరఫరా చేస్తామని భారతదేశానికి వాగ్దానంచేశారు. ఇందులో ఇంతవరకు సగం మాత్రమే సరఫరా అయినాయి. ప్రస్తుత క్లిష్టపరిస్థితిని తట్టుకోవడానికి మరోఐదు, పదిలక్షల టన్నుల ధాన్యాలు సరఫరా చేయడం కాంగ్రెసు అధికారులకేమీ అడ్డురాదు.

స్వహం సహాయక విధానాన్ని భారతదేశం బాగా నిర్లక్ష్యం చేస్తే, ఇంతకంటే అనువైన మరొకసమయంలో సరఫరా నిలిపివేస్తే అర్థం ఉంటుంది. కాని, అక్టోబరులో అందిన ఇంటర్ ఏజన్సీ నివేదిక, నవంబర్‌లో జరిపిన ప్రత్యేక సర్వే, డిసెంబర్‌లో భారతదేశం సందర్శించిన కాంగ్రెసు సభ్యుల బృందం భారతదేశ ఆహారోత్పత్తి కార్యక్రమం సంతృప్తికరంగాకొనసాగుతున్నదని ఏక కంఠంతో చెప్పాయి.

గత వేసవిలో అందరికంటే తక్కువ అనుమానాలు వెలిబుచ్చిన వ్యవసాయశాఖ మంత్రి ఫ్రీమన్ కూడా "భారతీయులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని ఇప్పుడు విశ్వసిస్తున్నారు. సహాయంచేసే బాధ్యతను అమెరికాతో పాటు సోవియట్ యూనియన్ తదితర దేశాలు కూడా పంచుకొనడానికై భారతదేశంపై ఒత్తిడి తీసుకొనిరావడం ప్రెసిడెంట్ ప్రధానోద్దేశ్యం కాదని ఫ్రీమన్ సూచించారు.

గిరిజన సంక్షేమానికై ఇతోధిక ప్రాధాన్యం

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం: దేవాదాయశాఖ పునర్ వ్యవస్థీకరణకు సంకల్పం

హైదరాబాద్, డిసెంబర్ 22

రాష్ట్రంలో అనగిరి ప్రాంతాల అభివృద్ధి పథకం ఇతోధిక శ్రద్ధ వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నేడు నిశ్చయించినది.

గిరిజన సంక్షేమానికి ఇచ్చే సొమ్ము ఇకనుండి కొత్తగా ఏర్పాటైన గిరిజన సంక్షేమ శాఖపరంగా అభివృద్ధి అవుతుంది.

నేడు మంత్రి వర్గసమావేశానంతరం అధికార ప్రతినిధి ఒకరు పై విషయాలను తెలియజేసారు.

దేవాదాయ శాఖను పునర్ వ్యవస్థీకరించాలని మంత్రివర్గం నిశ్చయించినది. పునర్ వ్యవస్థీకరణ పథకంగా తెలంగాణా ప్రాంతంలోని దేవాదాయశాఖ అసిస్టెంట్ సెక్రటరీలకు ఆంధ్ర ప్రాంతంలోని డిప్యూటీ కమిషనర్‌లతో సమాన హోదా యిస్తారు.

తూర్పు గోదావరి జిల్లాలోని యానాం వద్దగల తోళ్ళ శుద్ధి కర్మాగారాన్ని పాండిచేరి ప్రభుత్వం నుండి స్వీకరించాలన్న లఘు పరిశ్రమల కార్పొరేషన్ కృషియాన్ని మంత్రివర్గం ఆమోదించినది.

జహీరాబాద్‌లో బంగారాదు పండించే రైతుల సహకార సంఘానికి లక్ష రూపాయల రుణం ఇవ్వడానికి గూడా ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది.

మధ్య ప్రదేశ్‌లో గోవధ నిషేధం అమలుకు చర్యలు

ముఖ్యమంత్రి మిశ్రా ప్రకటన

భోపాల్, డిసెంబర్ 22 (యు.ఎన్.ఐ)

ఇతర రాష్ట్రాలలో వధించడానికి మధ్యప్రదేశ్ నుండి ఆవులను ఎగుమతి చేయడాన్ని త్వరలోనే నిషేధిస్తామని ముఖ్యమంత్రి శ్రీ ద్వారకా ప్రసాద్ మిశ్రా నేడిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఇందుకోసం ఒక ఆర్డినెన్సు రూపొందించామని. రాష్ట్రపతి ఆమోదానికై దీనిని ఢిల్లీకి పంపుతున్నామని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరాంతంవరకు రాష్ట్రమంతటా ఈనిషేధం అమలుకు రావచ్చునని ఆయన చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో గోవధను ప్రభుత్వం ఇదివరకే నిషేధించింది.

లాసా రేడియో "వాగ్దానాలపై దలైలామా ఖండన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

ప్రవాసంలో ఉన్న టిబెట్లు స్వదేశానికి తిరిగి వచ్చినట్టయితే వారికి సంపూర్ణ మత స్వాతంత్ర్యం ఉంటుందని లాసా రేడియో ప్రకటిస్తున్నదని ధర్మశాలనుండి దలైలామా కార్యాలయం జారీచేసిన వార్తాలేఖ తెలియచేస్తున్నది. ప్రవాసంనుండి స్వదేశానికి తిరిగి వచ్చే టిబెటన్లకు సకల సౌకర్యాలు లభిస్తాయన్న వాగ్దానంతో చైనా విమోచన సైన్యం టిబెట్ ప్రాంతీయ కార్యాలయం, టిబెట్ స్వయంపాలన మండలి జారీచేసిన 7 అంశాల ప్రకటనను లాసా రేడియో ఈ నెల 10వ తేదీన ప్రసారం చేసినదని ఆ వార్తాలేఖలో పేర్కొన్నారు.

సంపూర్ణ మత స్వాతంత్ర్యం, ఇష్టమైనచోట నివసించడానికి, జీవనోపాధి ఎర్పరచుకొనడానికి స్వేచ్ఛ ఉంటుందని అప్రకటనలో వాగ్దానం చేసారట.

ఉఖ్రుల్ ప్రాంతంలో రెండు చౌకీలపై నాగావిద్రోహుల దాడి

రైఫిల్ దళానికి సహాయంగా సైనికుల తరలింపు

కలకత్తా డిసెంబర్ 22 (పి. టి. ఐ)

కాల్పుల విరమణ ఒప్పందం వర్తించే ఉఖ్రుల్ సబ్ డివిజన్‌లోని రెండు చౌకీలపై నిన్నటినుండి నాగా విద్రోహులు విరమం లేకుండా కాల్పులు జరుపుతున్న కారణంగా మణిపూర్ రైఫిల్స్, సెంట్రల్ రిజర్వ్ బలగాలకు తోడ్పడే నిమిత్తం సైనికులను తరలించారు.

ఇంఫాల్-ఉఖ్రుల్ రోడ్డులోని రెండు చౌకీలపై అకస్మాత్తుగా దాడి జరిపి నిన్న ఉదయం నుండి నాగా విద్రోహులు కాల్పులు జరుపుతూనే ఉన్నారని అధికార వర్గాల వారు తెలిపారు. మొత్తం ఇద్దరుసిపాయీలు మరణించారు. నగైము అనే చౌకీపై రెండు పార్శ్వాలు దాడి జరిపారు. ఆ చౌకీని నలువైపుల నుండి చుట్టుముట్టినట్టు అధికార వర్గాలవారు తెలిపారు.

సుందరయ్యతో సహా కొంతమంది ఎన్నికలలో పోటీ చేయరట

శ్రీ బసవపున్నయ్య వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 22 (పి. టి. ఐ, యు. ఎన్. ఐ)

శ్రీయుతులు నంబూద్రిపాద్ వి. టి రణదివే ఉభయులూ లోక్ సభకు పోటీ చేయనున్నట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను అతివాద కమ్యూనిస్ట్ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ మాకినేని బసవపున్నయ్య నేడు ఇక్కడ ఖండించారు. శ్రీ నంబూద్రిపాద్ తమ స్వస్థలానికి చెందిన నియోజకవర్గం నుండి అసెంబ్లీకి పోటీచేస్తున్నారు: ఎన్నికల అనంతరం కేరళలో ఏర్పడే ప్రభుత్వానికి ఆయన నాయకత్వం వహించవచ్చునని. శ్రీ రణదివే అసలుపోటీ చేయడంలేదని శ్రీ బసవపున్నయ్య చెప్పారు.

శ్రీయుతులు రణదివే, సుందరయ్య, ప్రమోద్ దాసు గుప్తాలతో సహా మరి కొంతమంది నాయకులూ పార్టీ నిర్మాణ వ్యవహారం చేసుకుంటామని సంకల్పించినట్టు ఆయన చెప్పారు. అయితే వారిలో కొంతమంది రాష్ట్ర పార్టీల అభ్యర్థినలపై పోటీచేయడానికి అంగీకరించవచ్చునని ఆయన అన్నారు.

పాలనా సంస్కరణల సంఘనివేదిక సమర్పణ ఆలస్యమయే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (యు ఎన్.ఐ)

పరిపాలనా సంస్కరణల సంఘం తన నివేదిక సమర్పించడానికి లోగడ ఆశించిన కాలంకంటె ఎక్కువ వ్యవధి పట్టవచ్చు.

వచ్చే సంవత్సరం ఆగస్టు నెలలో ఆ సంఘం తన నివేదికను సమర్పించగలదని లోగడ భావించారు. కొన్ని పరిశీలన బృందాలు వ్యవధి ఎక్కువ కోరిన కారణంగా నివేదిక సమర్పించడానికి మరి కొన్ని నెలలు ఎక్కువ పడుతుందని సంఘాధ్యక్షుడు శ్రీ మొరార్జీ చెప్పారు. అయితే ఈలోగా మరో శాశ్వాలిక నివేదికను సమర్పించే అవకాశాల గురించి పరిశీలన జరుగుతున్నట్టు ఆయన తెలిపారు.

చక్కెర ధర 8 పైసల వరకు హెచ్చు సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

చెరకు కనీస ధరలను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నేడు నిర్ణయం గైకొన్న ఫలితంగా చక్కెర ధర కిలోకు మూడు నుండి ఎనిమిది పైసల వరకూ పెరగవచ్చు.

చక్కెర ధర ఖచ్చితంగా ఎక్కడ ఎంత పెరుగుతుందనే విషయం ఆయా ప్రాంతాలపై ఆధారపడి ఉంటుంది.

అయితే అహెచ్చింపు ప్రస్తుతపు నిలలను వర్తింపదు.



(NLC-722)

పూర్తి చెల్లింపుపైగాని
లేక
వాయిదాల పద్ధతిపైగాని
murphy radio
Delights the home!
"మర్ఫీ" రేడియోలు
హైదరాబాద్ రేడియోహౌస్
అబిడ్‌రోడ్ ఫోన్: 35478

NAS-b326c A)

సరియైన మార్గములో అభివృద్ధి

కనరా బ్యాంకుయొక్క స్థాపకులు శ్రీ సుబ్బారావ్ పై సరియైన లక్ష్యముతో సశకము చేసెత. కనరా బ్యాంకు బ్యాంకింగ్ వ్యవహారములను నిర్వహించే ఒక సంస్థగా మాత్రమే కాకుండా ప్రజలు దానిపై ఆధారపడగలిగేదిగా ఉండాలి. అది జాతీయ ఉద్యమములో ముఖ్యమైన పాత్ర వహించేదిగా ఉండాలి అనేదే ఆ లక్ష్యము.

కనరా బ్యాంకు ఒక లక్ష రూపాయలకు ఎంతో తక్కువైన మూల ధనముతో ప్రారంభమై, నేడు రెండు వందల యింతలకు పైగా అభివృద్ధి పొందినందుకు గర్విస్తోంది.

1906 సంలో ఒక్క బ్రాంచి మాత్రమే గల దీనికి నేడు 240 పైగా బ్రాంచీలు కలవు. పూర్వపు 4 గురు ఉద్యోగులకు యిప్పుడు 6000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. నిజంగా ఎంతో చిన్నదిగా ప్రారంభమైన యీ బ్యాంకు నేడు 7వ స్థానమును పొందింది. అంతేకాక, దక్షిణ భారతములో చాల పెద్ద బ్యాంకుగా గణనకు వచ్చింది మరియు దాని వజ్రోత్సవ సంవత్సరము జరుపుకొంటోంది. మేము సాధించిన యీ ఫలితములు చిన్నవి కావని, యివి సాధ్యపరుటకు సరియైన మార్గములో కృషి జరుగుటవలన, జరుగుచుండుటవలన మాత్రమేనని మేము నమ్ముతున్నాము.

60 ఏళ్ల నమ్మకమైన సేవ—
1వ జూలై 1906—1వ జూలై 1966 వరకు.
అఖిల భారత వజ్రోత్సవ
కార్యక్రమములు జూలై—డిసెంబరు 1966

SERVING TO GROW-GROWING TO SERVE
CANARA BANK LTD 1906 1966
మూలధనము
—110 కోట్లకు పెంచినది
—240 పైగా బ్రాంచీలు
ప్రపంచ మంతటా
కరెస్పాండెంట్లు కలరు.

కనరా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రైట్‌హౌస్ హిల్, మంగుళూరు.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 112, జయచామరాజేంద్ర రోడ్, బెంగుళూరు.


STA'S; CB:9TE

బీహార్ క్షామబాధితులకు సహాయ కార్యక్రమంపై పర్యవేక్షణకు ఏర్పాటు

పాట్నా, డిసెంబర్ 22

బీహార్ రాష్ట్రంలోని అవాన్పిష్టిప్రాంతాల ప్రజలకు సహాయక కార్యక్రమాలు సక్రమంగా అమలుజరగడానికి రాష్ట్రంలోని 40 సబ్ డివిజన్‌లలోని సంబంధదళాలను బీహార్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక్కొక్కదళంలో సీనియర్ మేజిస్ట్రేటు. బీహార్ సహాయక సంఘం ప్రతినిధి, ఆ ప్రాంతపు సంఘసేవకుడు వుంటారు.

ఈ దళాలు చవుక ఆహారడిపోలకు జ్యోతిక సహాయక కేంద్రాలకు ఆకస్మికంగా వెళ్లి, అక్కడ ఏ విధమైన మోసాలు జరగకుండా చూస్తారు. అట్టి పాపులు లేనెస్సులను అవసరమైతే రద్దు చేయడ లేక ఆ మేజిస్ట్రేటుకు అధికారం వుంది. పంచాయతీలు బ్లాకులలోని నిపిబ్బందీ తప్పులుచేస్తే, వారిమీద కూడా చర్య తీసుకోడానికి ఆయనకు అధికారంవుంది.

ప్రణాళికాసంఘం అదనపు కార్యదర్శి నియామకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22

శ్రీ ఆర్. ఆర్. భాల్. ప్రణాళికా సంఘంలో కార్యక్రమాల నిర్వహణ విషయాలలో సలహాదారుగా ప్రవేశించారు. యోజనకు ప్రణాళిక సంఘంలో అదనపు కార్యదర్శి హోదా యివ్వబడింది. తూర్పుప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల రచన విషయాలను శ్రీ భాల్ నిర్వహిస్తారు. పశ్చిమ బెంగాలు, అస్సాం, ఒరిస్సా, నాగాలాండ్, కేంద్రపాలిత ప్రాంతాలైన మణిపూర్, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, లక్కాదీవ్‌లు, మినికాయ్ దీవులు, ఈశాన్య సరిహద్దు ప్రాంతం మొదలైనవి తూర్పు ప్రాంతం కిందకు వస్తాయి

కేరళ, ఢిల్లీ ప్రాంతాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల రచన విషయాలను కూడా శ్రీ భాల్ నిర్వహిస్తారు. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణ విషయంలో సలహాలివ్వటానికి సలహాదారులు ఇదివరకే వున్నారు.

శ్రీభాల్, ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ కంపెనీకి అధ్యక్షుడుగాను, మేనేజింగ్ డైరెక్టరుగాను సుమారు రెండేళ్లు పనిచేశారు. నూనెలు ఖనిజాయువుల సంఘానికి సుమారు మూడేళ్ళపాటు అధ్యక్షుడుగా ఉన్నారు. అంతకుముందు ఈయన ఢిల్లీకి మునిసిపల్ కమిషనరుగా కూడా పనిచేశారు. దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖకూ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖకూ సంయుక్త కార్యదర్శిగాకూడా పనిచేశారు. కేంద్రపాలిత ప్రాంతాలలో పరిపాలనాసంబంధమైన విషయాలతోనూ, అభివృద్ధి కార్యక్రమాలతోనూ ఈయనకు సన్నిహిత సంబంధముంది.

ఆకాశవాణి టెలివిజన్ కార్యక్రమానికి అంతర్జాతీయ బహుమతి

న్యూఢిల్లీ డిసెంబర్ 22

ఆకాశవాణి పాఠశాలా విద్యార్థులకోసం నిర్వహిస్తున్న టెలివిజన్ కార్యక్రమానికి జపాన్‌లోని ఒసాకాలో జరిగిన అంతర్జాతీయ విద్యా కార్యక్రమాల పోటీలలో ఎనిమి బహుమతి (అత్యుత్తమ బహుమతి) లభించింది. "ఆంగ్లములో టెలివిజన్ పాఠాలు 8 వ తరగతి విద్యార్థులు మూడవ పాఠం అన్న అంశానికి యీ బహుమతి లభించింది. త్రిమితి కాన్పిలుకు చెందిన శ్రీమతి యం. జి. వాసవాని ఈ పాఠాన్ని రచించారు. స్థానిక ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలలో ఉపాధ్యాయిని శ్రీమతి వాగ్లా ఈ కార్యక్రమ నిర్మాత.

ఢిల్లీ విద్యాశాఖ సహకారంతోనూ పోర్టు ధర్మసంస్థ ఆర్థిక సహాయంతోనూ ఆకాశవాణి 1961 నుంచీ పాఠశాల విద్యార్థులకు టెలివిజన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమం క్రింద వారానికి 18 పాఠాలు ప్రసారమౌతాయి. భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్రం ఇంగ్లీషులను గురించిన పాఠాలుంటాయి. సుమారు 1,32,000 మంది విద్యార్థులు శాస్త్ర పాఠాలను, 96 000 మంది విద్యార్థులు ఆంగ్ల పాఠాలను నేర్చుకుంటున్నారు.

అమరావతి జిల్లాలో ఆనావృష్టి

అమరావతి, డిసెంబరు 22 (పి. టి. ఐ)

అమరావతి జిల్లాలో 482 గ్రామాలు అనావృష్టివల్ల దెబ్బ తిన్నాయని నాగపూర్ డివిజనల్ కమిషనర్ డాక్టరు ఎమ్. ఎన్. దేశాయ్ నిన్న ఇక్కడ చెప్పారు.

జయపూర్ వ్యవసాయ ప్రదర్శనంలో పశ్చిమ జర్మనీ విభాగం

జయపూర్, డిసెంబర్ 20 (యు. పి. యస్)

జయపూర్‌లో ఏర్పాటైన చతుర్థ జాతీయ వ్యవసాయ ప్రదర్శనంలోని జర్మన్ విభాగం ఆదర్శప్రాయమైన భారత జర్మన్ సహకారానికి ప్రత్యక్ష నిదర్శన అని చెప్పవచ్చు. భారతకృషికి సమాజ్ వారిచే నిర్వహించబడుతున్న ఈ ప్రదర్శనలోని చెయిచదరపుమీటర్ల జర్మన్‌శాల. వ్యవసాయ రంగంలో జర్మనులు గడించిన అనుభవాలను, సాధించిన విజయాలను ప్రతిబింబమటంలో సందేహంలేదు. భారత రేవాభావరణానికి సరిపడిన వ్యవసాయ పరికరాలు, రసాయనిక పదార్థాలు ఈ విభాగంలో ప్రదర్శించబడ్డాయి.

ఈ విభాగంలో పాల్గొన్న 50 మంది జర్మన్ ప్రదర్శకులు, భారతదేశంలో వ్యవసాయోత్పత్తికి, కోళ్లు పశువుల అభివృద్ధికి, జీరపరిశ్రమ అభివృద్ధికి పశువైద్యానికి చెందిన అత్యాధునిక పరికరాల్ని సామాగ్రిని ప్రదర్శించటమేగాక ప్రత్యక్షంగా వాటి వాటి ఉపయోగం ప్రయోగాల సహాయంతో వివరిం చేస్తారు. ఆయా విభాగాలకు చెందిన డాక్యుమెంటరీ చిత్రాల్ని గూడా ప్రదర్శించుతారు. ఎత మహావృక్షాన్నైనా రెండే రెండు నిముషాల్లోనే పడవేయగల మరఅంపం, రెండుచక్రాల మరబాగాల్ను ఈ విభాగాన్ని దర్శించిన ప్రతిఒక్కరిని విశేషంగా ఆకర్షించాయి.

ఈ వ్యవసాయ, ప్రదర్శనను పురస్కరించుకొని డిసెంబర్ 17న జరుపబడిన జర్మన్ దినోత్సవంలో భారతదేశంలోని జర్మన్ రాయబారి ప్రసంగిస్తూ భారతదేశంలో నిర్వహించబడిన వాలుగు జాతీయ వ్యవసాయ ప్రదర్శనల్లోనూ మా దేశం పాల్గొన్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. భారతదేశంలో వ్యవసాయాభివృద్ధికి జర్మనీ చూపుతున్న శ్రద్ధ కృతజ్ఞతాపూర్వక సహకారం దీని మూలంగా వెల్లడవగలవు అన్నారు. భారతదేశంలో జర్మన్ సహకారంతో ప్రారంభించిన మిట్టి హిమాచల్ పథకాలు విజయవంతమయ్యాయి. కారణంగా వచ్చే సమీపరిలో నీలగిరి జిల్లాలో గూడా ఈ పథకం ప్రారంభించబడుతుంది

త్రిపురలో గృహనిర్మాణ పథకానికు 65 లక్షలు కేటాయింపు

కార్యాచరణ బృందం సిఫార్సులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22

చతుర్థ పంచవర్ష ప్రణాళికాకాలంలో గృహనిర్మాణం, నగరాభివృద్ధి పథకాలకుగాను త్రిపుర ప్రభుత్వానికి మొత్తం 65లక్షల రూపాయలు కేటాయించాలని గృహనిర్మాణం, నగరాభివృద్ధి విషయాలు గురించిన కార్యాచరణబృందం సిఫార్సు చేసింది.

ప్రభుత్వం సబ్సిడీ యిచ్చే పారిశ్రామిక గృహ నిర్మాణ పథకాలకు పది లక్షల రూపాయలు యివ్వాలని నిర్ణయం జరిగింది. ఆర్థికంగా బలహీనవర్గాల వారికి ఈ పథకాలకింద వసతి సౌకర్యాలుకూడా సమకూర్చబడుతాయి.

తక్కువ ఆదాయంవచ్చే వారికి గృహాలు నిర్మించేందుకు ఉద్దేశించిన పథకానికి 15 లక్షల రూపాయలు యివ్వాలని కార్యాచరణబృందం సూచించినట్టు తెలుస్తున్నది. మధ్యరకం ఆదాయం ఉన్న వారికి గృహాలనిర్మాణానికి సంబంధించిన పథకానికీ, గ్రామాలలో గృహాల నిర్మాణ ప్రాజెక్టుల పథకానికీ ఒక్కొక్కదానికి పది లక్షల రూపాయలు, కోటలలో పనిచేసే కార్మికులకు గృహాలు నిర్మించేందుకు ఉద్దేశించిన పథకానికి ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని కార్యాచరణ బృందం సూచించినట్టు తెలుస్తున్నది.

మురికివాడల నిర్మూలానికి 2 లక్షల రూపాయలు ప్రత్యేకించాలని సూచించారు.

నగర అభివృద్ధి కార్యక్రమాలకు 15 లక్షల రూపాయలు యివ్వాలని కార్యాచరణ బృందం సిఫారసుచేసింది.

ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో వివిధ గృహనిర్మాణ పథకాలకు నగరాభివృద్ధి పథకాలకు 5 లక్షల 57 వేల రూపాయలు కేటాయించాలని, 1967-68 లో ఈ పథకాలకు 7 లక్షల 50 వేల రూపాయలు కేటాయించటానికి కార్యాచరణ బృందం సిఫారసు చేసింది.

ఇండియా, ఆస్ట్రేలియా స్కూల్ బాయిస్ క్రికెట్ పోటీపై రేడియోవ్యాఖ్య

హైదరాబాదు, డిసెంబర్ 22

హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంవద్ద ఇండియన్ స్కూల్ బాయిస్-11 జట్టుకూ, ఆస్ట్రేలియన్ స్కూల్ బాయిస్ జట్టుకూ 24, 25, 26 తేదీలలో జరుగనున్న క్రికెట్ పోటీ సందర్భంలో ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని ప్రసారం చేస్తుంది. వ్యాఖ్యానకులు శ్రీ కె. శ్రీనివాస అయ్యంగార్, శ్రీ భాగవత్ చంద్ ఖన్నా, శ్రీ సైమాన్ స్వామి, మహమ్మద్ హామన్ సిద్దికి, శ్రీ పాచ్. కె. శ్రీనివాసి, శ్యామ్ కర్యాండే.

ఏడారు హోటల్‌పై 300 మంది దాడి

ఏలూరు, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

ఏలూరులో నిన్న సుమారు 300 మంది ఒక కాఫీహోటల్‌పై దాడిచేసి కుర్చీలు, బల్లలు, పాత్రసామగ్రి తిన్నబండారాలన్నిటిని విధ్వంసం చేశారు. వీరు విద్యార్థులని అంటున్నారు.

గత సోమవారంనాడు ఒక విద్యార్థి హోటల్లో బిల్లు చెల్లించకుండా జారిపోతుండగా హోటల్ వారు పట్టుకొని డబ్బులేదని చెప్పిన ఆ విద్యార్థి చొక్కా చిప్పి డబ్బుకుబదులుగా జాకెట్టు పెటుకున్నారట. అందుకు ప్రతీకారచర్యగా నిన్నటి దాడి జరిగినదని చెబుతున్నారు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

రాష్ట్రంలో గత నెల కలరా, మశూచిపై 108 మంది మృతి

హైదరాబాద్, డిసెంబర్ 21 (పి టి ఐ)

రాష్ట్రంలో గత నెల కలరా, మశూచి వ్యాధి ప్రబలింది. 424 మందికి కలరా సోకగా 96 మంది మరణించారు. అట్లే బదులో 287 మందికి కలరా సోకగా 67 మంది మరణించారు.

గత నెలలో 114 మందికి మశూచి సోకగా వారిలో 22 మంది మరణించారు.

కాంబోడియాతో దక్షిణ కొరియా సంబంధాల తెగతెంపులు

సియోల్, డిసెంబర్ 21 (ఎ.ఎఫ్.పి)

కాంబోడియాతో తమకుగల కాన్సులర్ స్థాయి సంబంధాలను తెగతెంపులు చేసుకొంటున్నట్లు దక్షిణ కొరియా నేడు ప్రకటించింది. ప్నామ్‌పెన్‌లోని తమ కాన్సులేట్ జనరల్ కార్యాలయాన్ని మూసివేస్తున్నట్లుకూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆరు నెలల్లోగా గోవధ నిషేధం అమలుకు వెంటనే హామీఇవ్వాలి

ప్రభుత్వానికి శంకరాచార్య అభ్యర్థన

పూరీ డిసెంబర్ 22 (పి.టి.ఐ)

గోవధను నిషేధించగలమని ఆరు నెలల్లోగా దానిని అమలు పరిచగలమనీ కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని కోరినట్టుగా పూరీ పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య వివరించారు. మొన్నటి రోజున తాము జారీ చేసిన ప్రకటనపై పత్రికలలో పడిన వార్తలలో వచ్చిన లోపాలను పురస్కరించుకొని ఆయన ఈ విశదీకరణ చేశారు.

(గోవిత సంపూర్ణనిషేధానికి సమ్మతి ప్రకటించి, దానిని వారంలోగా అమలు జరపాలని ఆయన తీర్పునట్లుగా వార్తా సంస్థ ప్రచారాలలో పొరపాటు తప్పుగా ప్రకటించింది.)

జడ్ ధాని కేసులో ఈనెల 24న జడ్జీ న్యాయస్థానం తీర్పు

పాట్నా, డిసెంబర్ 22 (రాయిటర్)

గత సంవత్సరం అక్టోబర్ లో జరిగిన కమ్యూనిస్టుల తిరుగుబాటు యత్నంలో అరెస్టుచేసిన ఎంపీ పరిధి ఛాయ్యుడని కేసుపై, నిన్నరాత్రి సైనిక న్యాయస్థానంలో మాజీపై మాజీ ప్రధాని సేనాని ఉమార్ ఖాన్ విచారణ సందర్భంలో ప్రభుత్వ న్యాయవాదికీ, నిందితుని న్యాయవాదికీఘర్షణ జరిగింది.

నిందితునికి మరణశిక్ష విధించాలని ప్రాసిక్యూటర్ కోరారు.

ఈ నెల 24న న్యాయస్థానం తీర్పు చెబుతుంది.

పరిశ్రమలకులైసెన్సులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22

కేంద్ర పరిశ్రమల మంత్రిత్వశాఖ డిసెంబర్ 3వ తేదీతో అంతమైన పక్షం రోజులలో పరిశ్రమల అభివృద్ధి, క్రమబద్ధపు చట్టంక్రింద నడుస్తున్నవాటికి లైసెన్సులు మంజూరుచేసింది. మోటారుకార్లు పరిశ్రమ పంచదార పరిశ్రమ, ఖనిజ పరిశ్రమలు, ఇనుము ఉక్కు పరిశ్రమ ఇనుము కలియని లోహాల పరిశ్రమ, విద్యుచ్ఛక్తి పరికరాలు, విద్యుచ్ఛక్తి కేబుళ్ల పరిశ్రమ, మందుల పరిశ్రమ, మొదలైనవి పైవాటిలో వున్నాయి.

ఐదు సంస్థల పేర్లలో మార్పులు చేయడం జరిగింది. వాటికు సంస్థలు తమ లైసెన్సులను తిరిగియిచ్చాయి.

రైల్వేవాగన్లఉత్పత్తిలో కోతరద్దుకై యత్నం

ప్రైవేటు రంగంలోని ఇంజనీరింగ్ పరిశ్రమకు కేంద్ర మంత్రి పాటిల్ హామీ

బొంబాయి డిసెంబర్ 22 (పి.టి.ఐ)

ప్రైవేటు రంగంలోని ఇంజనీరింగ్ పరిశ్రమలో రైల్వే వాగన్లు తదితర పరికరాల ఉత్పత్తిలో విధించిన కోతను రద్దుచేయడానికై కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ చెప్పారు.

ఇంజనీరింగ్ పరిశ్రమ ఉత్పత్తిని దెబ్బతీస్తున్న ఈ కోతను రద్దుచేయడానికై ఆర్థిక మంత్రిత్వశాఖను, ప్రణాళికా సంఘాన్ని తన మంత్రిత్వశాఖ కోరిందని భారత ఇంజనీరింగ్ సంఘం పశ్చిమ ప్రాంత 20వ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ చెప్పారు.

రైల్వేలు, కేంద్ర ప్రభుత్వ ఇతర శాఖలు ఇచ్చే ఆర్డర్లపై చేసే ఇంజనీరింగ్ పరిశ్రమ ఆధిపాధికంగా ఆధారపడిఉన్నదని ప్రభుత్వానికి తెలుసుననీ ప్రభుత్వ కొనుగోలు తగ్గిపోవడం వల్ల ఈ పరిశ్రమ ఉత్పాదనాశక్తి పెరుగాలయి. కార్మికులకు నిరుద్యోగం ఏర్పడి తీవ్ర పరిణామాలు సంభవిస్తున్నాయనికూడా ఆయన చెప్పారు.

అంతకు ముందు సంమార్యతుడు శ్రీ టి. వి. పా ప్రసంగిస్తూ, ప్రైవేటు రంగంలోని ఇంజనీరింగ్ పరిశ్రమలో వాగన్ల ఉత్పత్తిని 1966-67 సంవత్సరంలో గత సంవత్సరంకంటె 25 శాతం వరకు రైల్వేలోర్డు తగ్గించింది. ఇతర రైల్వే పరికరాల ఉత్పత్తిని కూడా కోత విధించిందనీ చెప్పారు. ఇచ్చిన ఆర్డర్లను ఈ విధంగా తగ్గించడంవల్ల వీటిని సరఫరా చేయడానికి కంట్రాక్టులు తీసుకొన్న పరిశ్రమలలో నేళాక, తమ ఉత్పత్తిలో అత్యధికభాగం రైల్వే అవసరాల కోసం సరఫరాచేసే ఉక్కుపరిశ్రమలలో కూడా తీవ్రపరిణామాలు వస్తున్నాయని ఆయన అన్నారు.

ఇంజనీరింగ్ సరకులను రైల్వేలు, కేంద్ర ప్రభుత్వ సరఫరా, పంపిణీల డైరెక్టర్ జనరల్ అత్యధికంగా ఖరీదు చేస్తారనీ, 1965-66 సంవత్సరంలో రైల్వేలు 493 కోట్ల రూపాయల సరకులను, ఈ డైరెక్టర్ జనరల్ 320 కోట్ల రూపాయల సరకులను ఖరీదు చేశారని ఆయన చెప్పారు. ఈ విధంగా భారీ యెత్తున ఖరీదు చేయడం పరిశ్రమ ఉత్పాదనాశక్తిని పెంపొందిస్తుందనీ, ఈ ఖరీదును పూర్తిగానాగి, కోత వరకు గాని ఉపసంహరించుకోంటే దానివల్ల కలిగే పరిణామాలను సుకుపుగానే ఊహించవచ్చుననీ ఆయన అన్నారు.

ఇంజనీరింగ్ పరిశ్రమలోని వివిధ రంగాలలో ఉత్పాదనాశక్తిని పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితులను చక్కబెట్టడానికై ప్రభుత్వరంగ పరిశ్రమలు ఇచ్చే ఆర్డరను క్రమబద్ధం చేయడం ద్వారా, ప్రణాళికా కార్యక్రమాల అమలులో సంబంధంగల వివిధ సంస్థలు, ప్రణాళికా సంఘం మధ్య సమన్వయం సాధించడం ద్వారా కృషి చేయవచ్చునని కూడా శ్రీ పాటిల్ సూచించారు.

ఉక్కు ఉద్యమంలో అరెస్టయిన ఇద్దరి నాయకుల విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 22 (పి. టి. ఐ)

ఇటీవల ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమ సందర్భంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టయిన కాకినాడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శ్రీ సి. వి. కె. రావుమా, శ్రీ పి. యస్. శర్మను నేడు విడుదల చేసారు.

వారిద్దరినీ కాకినాడలో అరెస్టు చేసి నగరానికి తీసుకువచ్చి సెంట్రల్ జైలులో ఉంచారు.

కాకినాడ నుండి అసెంబ్లీకి పోటీ చేయాలని శ్రీ సి. వి. కె. రావు నిర్ణయించుకున్నారు. తనను నిర్బంధించడానికి వ్యతిరేకంగా ఆయన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను కూడా దాఖలు చేసారు. ఆ పిటిషన్ పై ఈ నెల 26వ తేదీన పరిశీలన పూర్తికావలసి ఉన్నది.

గ్రీస్‌లో కొత్త మంత్రి వర్గం ఏర్పాటు

ఏథెన్స్ డిసెంబర్ 22 (రాయిటర్)

గ్రీస్ నేషనల్ బ్యాంక్ గవర్నర్ అయానిస్ తరస్కెవోపౌలస్ ప్రధానిగా ఏర్పడిన నూతన మంత్రివర్గం నేడు కాన్‌స్టాంటిన్ రాజు సమక్షంలో సమాన స్వీకారం చేసింది పౌలస్-వయస్సు 66 సంవత్సరాలు.

ఈ కొత్త మంత్రివర్గంలోని సభ్యులంతా రాజకీయాలలో లేనివారే ఒక్కరూ పార్లమెంటు సభ్యులు కారు

గత 15 మాసాలుగా సైపరోసి సైపరోపౌలస్ నాయకత్వంలో పనిచేసిన మంత్రివర్గం నిన్న రాజీనామా చేయడంతో ఈ కొత్త మంత్రివర్గం ఏర్పాటయింది.

పార్లమెంటులో మైనారిటీ పనిచెందిన స్టెఫనో పౌలస్ మంత్రి వర్గానికి సమర్థనను 99 మంది సభ్యులుగల రాడికల్ యూనియన్ ఉపసంహరించుకోవడంతో స్టెఫనో పౌలస్ మంత్రివర్గం రాజీనామా చేసింది.

హర్యానాలో ఎన్నికల సర్దుబాట్లకై జనసంఘం-స్వతంత్రపార్టీ చర్చలు

న్యూఢిల్లీ, 22 (పి. టి. ఐ)

జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌ను తీవ్రంగా ప్రతిఘటించడానికై, హర్యానా రాష్ట్రంలో పార్లమెంటరీస్థానాలకు, అసెంబ్లీ స్థానాలకు త్రిముఖ పోటీలను జరగనివ్వం. స్వతంత్రపార్టీ నిర్ణయించగలదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ దయాభాయిపటేల్ నేడిక్కడ చెప్పారు

హర్యానా రాష్ట్రంలో తమ రెండు పార్టీలమధ్య ఎన్నికల సర్దుబాటు విషయమై జనసంఘ నాయకులతో చర్చలు సంతృప్తికరమైన విధంగా సాగుతున్నవనీ కొద్దిరోజులలో ఖచ్చితనిర్ణయం జరుగుతుందని శ్రీ పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు.

బీహార్ రాష్ట్రంలో తనపర్యటనను ప్రస్తావించి అనావృష్టి ఫలితంగా అక్కడ ఉన్నమైర పరిస్థితి దారుణంగా ఉన్నదనీ, అయితే ఈ తీవ్రపరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా లేదని శ్రీ పటేల్ తమ ప్రకటనలో చెప్పారు.

అనేక ప్రాంతాలలో ధాన్యంనిల్వలు పుష్కలంగా ఉన్నాయి. అయితే ప్రమాదం అమలులో ఉన్న ధాన్య నియంత్రణ విధానం ఫలితంగా మున్ముందు తమ స్వంత అవసరాల విషయమై వ్యవసాయదారులు, పర్యకులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతపు ఆంక్షలను తొలగించినట్టయితే ఈ వాడు బీహార్ కు ఆహార కొరత ఉండదు. అంతేకాక బెంగాల్ కు సరఫరా చేయడానికి కొంతమేరకు కూడా ఉంటుంది. ఇదికేవలం వ్యవస్థాపరమైన విషయం అని శ్రీ పటేల్ తన ప్రకటనలో చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో ఏడున్నర ఎకరాలు మించని కమతాలపై శిస్తురద్దు

భోపాల్, డిసెంబరు 22 (యు.ఎన్.ఐ)

ఏడున్నర ఎకరాలు మించని కమతాలపై భూమిశిస్తు రద్దుచేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంవల్ల సుమారు 60 శాతం మంది రైతులు లాభపడతారని అంచనా వేశారు.

మే 25 నుండి రైల్వే అప్రెంటిస్ పరీక్ష

న్యూఢిల్లీ, డిసెంబర్ 22

ప్రత్యక్ష తరగతి రైల్వే అప్రెంటిస్‌ల పరీక్ష 1967 మే 25 వ తేదీన ప్రారంభమౌతుందని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. ఈ పరీక్షను 1967 మే 29వ తేదీన ప్రారంభించాలని ఇంతకు ముందు నిర్ణయించారు.

వియత్నామ్ యుద్ధంలో ఆస్ట్రేలియా సైన్యం 6 వేలకు హెచ్చింపు

కాన్‌బెరా డిసెంబర్ 22 (రాయిటర్)

దక్షిణ వియత్నామ్ యుద్ధంలో పోరాడుతున్న తమ సైనికుల సంఖ్యను 4500 నుండి 6300లకు వచ్చే ఏడాదిలో పెంచాలని నిర్ణయించినట్లు ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్ హోల్డ్ నేడిక్కడ ప్రకటించారు.

యూనివర్సిటీ స్నాతకోత్సవంపై రేడియో నివేదిక

హైదరాబాద్, డిసెంబర్ 22

ఉస్మానియా విశ్వవిద్యాలయం 45 వ స్నాతకోత్సవం రేపు జరుగుతుంది. ఈ ఉత్సవ విశేషాలను వివరిస్తు రేపు రాత్రి 10 గంటలకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం రేడియో నివేదికను ప్రసారం చేస్తుంది ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ ఏ మీటర్లపై (అనగా మీడియం వేవ్ పై) వినవచ్చు.

నాగార్జునసాగర్ ఆయకట్టు అభివృద్ధిలో జాప్యానికి వర్షాభావపరిస్థితే కారణం

అగ్రికల్చర్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ఆరోపణలకు మంత్రి తోటరామస్వామి సమాధానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 22

రీఫైనాన్స్ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో కొనసాగవలసియున్న నాగార్జునసాగర్ ఆయకట్టు భూముల అభివృద్ధిక్రమపు ఏ పరిస్థితులు సృష్టించి మంత్రి గించినదీ, సహకారమంత్రి శ్రీ తోటరామస్వామి నేడు శాసనసభకు వివరిస్తు గడచిన కొద్దినెలల కాలంలో ఆయకట్టు భూముల అభివృద్ధి కార్యక్రమాలు శీఘ్రంగా నిర్వహించబడుతున్నాయని చెప్పారు.

ఈ సంవత్సరం సంప్రాప్తించి అసాధారణ కాటక పరిస్థితులకుతోడు కృష్ణానదిదిగువ కాలవనీరు గత మూడు సంవత్సరాల కాలంలో ఎన్నడూ తగ్గనంతటి కీడినకు వచ్చినందువల్ల, ఆయకట్టు భూములను సాగుభూమిలోకి తీసుకొనివచ్చే కార్యక్రమాలు ఆశించిన విధంగా సమాప్తిచెందలేదని సహకార మంత్రి పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు సమస్యపై రీఫైనాన్స్ కార్పొరేషన్ జారీచేసిన పత్రికా ప్రకటనకు సమాధానంగా సహకార మంత్రి శ్రీ తోట రామస్వామి విడుదలచేసిన సుదీర్ఘ ప్రకటనలో, రీఫైనాన్స్ కార్పొరేషన్ నాగార్జునసాగర్ కు ఇతర పథకాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసే విషయంలో, తమ వైఖరిని పునః పరిశీలన చేయగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

"నాగార్జునసాగర్ ప్రాజెక్టు పథకం క్రింద జరుగవలసిన ఆయకట్టు అభివృద్ధి కృషిని సంతృప్తి పరిశీలించే పర్యంతం కొత్త పథకాలు పెట్టబడని ఇచ్చే ప్రసక్తిని లేవనెత్తకూడదని కార్పొరేషన్ గైకొనిన నిర్ణయం. అభివృద్ధి కార్యక్రమాలకు రీఫైనాన్స్ కార్పొరేషన్ ఆర్థిక సహాయం లభించే అవకాశాలు మృగ్యమౌతున్నాయని" మంత్రి పేర్కొంటూ "ఇట్టి నిర్ణయం సబబైనదికాదని పునఃపరిశీలన జరపడం అవసరమని" అన్నారు.

కేంద్రభూమి తనఖా బ్యాంకు కొన్ని క్రమవిరుద్ధ చర్యలను జరిపినట్టు రీఫైనాన్స్ కార్పొరేషన్, ప్రభుత్వానికి తెలియపరచిన విషయం యదార్థమేనని శ్రీ రామస్వామి అంగీకరించారు. ఇట్టి పాలసీ విషయమై మంత్రివర్గంలో పరిశీలన జరిగిందని, లోపాలను సరిదిద్దుకోవాలని బ్యాంకు అధికారులకు ఉత్తరువులు జారీచేయబడినాయని మంత్రి చెప్పారు. ఈ పథకాన్ని నిర్వహించడంలో ఏర్పడిన ప్రతికూలతను కారణాన అదనంగా ఏర్పడిన సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగించకూడదని బ్యాంకు అధికారులకు ఉత్తరువులు జారీచేసినట్టు మంత్రి ప్రకటించారు.

రేవతి "శిక్షణ" విమానం పరీక్షకు సిద్ధం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (యు.ఎన్.ఐ)

"కార్తిక్" అనే విమానం నాల్గవ విమానాతో సహా రేవతి అనే మరో శిక్షణ విమానంకూడా పరీక్షా ప్రయాణాలకు ఇవ్వడం సిద్ధంగా ఉన్నది. రెండు లేక మూడు సీట్లు అమర్చడానికి వీలైన ఈ విమానాన్ని పౌర విమాన యాన శాఖ పరిశోధనా విభాగంవారు రూపొందించారు.

కొత్తగూడెం వద్ద అగ్ని ప్రమాదంలో 40 గుడిసెలు దగ్ధం

హైదరాబాద్ డిసెంబర్ 22 పి. టి. ఐ.

ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం ధర్మల్ స్టేషన్‌వద్ద మంగళవారంనాడు ప్రమాదవశాత్తు నిప్పంటుకొనడంవల్ల సలభయి గుడిసెలు కాలిపోయి సుమారు లక్ష రూపాయల ఆస్తినష్టమైనదని నేడిక్కడికి అధికారికంగా సమాచారం అందింది.

ప్రాణనష్టమేమీ జరగలేదు.

గిడ్డంగులలో ధాన్యం నష్టం రెండున్నర శాతం మాత్రమేనట

న్యూఢిల్లీ, డిసెంబరు 22 యు.ఎన్.ఐ

దేశంలో ఆహార ధాన్యాలను నిల్వచేయడంలో సరుకు వృథాకావడం అవుతున్నదని దేశంలోను, విదేశాలలోను సాగుతున్న విమర్శలలో అధిక భాగం అతిశయోక్తులతో నిండిఉన్నదని కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ప్రకటించినది

ఆహార ధాన్యాలను నిల్వచేయడంలో సరుకు వృథాకావడం ఐదు శాతంకంటె ఎక్కువ ఉండదని మంత్రిత్వశాఖ ఇటీవల ఒక సమీక్షలో తెలియపరిచినది. కాగా, 30 శాతం నుండి 50 శాతంవరకు సరుకు వృథా అవుతున్నట్టు విమర్శకులు పలుకారులుగా పేర్కొంటున్నారు. ఆహార ధాన్యాల నుండి రాళ్ళు, మట్టిని తొలగించడమే కాక, ధాన్యం ఎండిపోవడంవల్ల ఏర్పడ్డ తరుగు నంతటినీ నష్టంగా జమకడుతున్నారని ఆ నివేదికలో చెప్పారు.

ఎలుకల మూలంగా ఆహార ధాన్యాల నష్టం గురించి పరిశీలనకు జాతీయ స్థాయిలో ఏర్పాటైన సంఘం ఇటీవల సమర్పించిన నివేదికలో, ఆహార ధాన్యాలకు ఎలుకలవల్ల అపారనష్టం కలుగుతున్నదనే వాదాన్ని ఖండించినది ఎలుకల మూలంగా ఏర్పడుతున్న నష్టం రెండున్నర శాతంకంటె కొంత తక్కువేనని ఆ సంఘం ప్రకటించినది.

ధాన్యాన్ని నిల్వచేయడంలో ఇతర సమస్యల పరిశీలనకై మంత్రిత్వశాఖ మరొక సంఘాన్ని కూడా ఏర్పాటు చేసింది. పంటకోసిన దరిమిలా 6 శాతం నుండి పది శాతం వరకు ధాన్యం తరుగు ఏర్పడుతుందని, ధాన్యం తడి ఆరిన తర్వాత ఏర్పడే తరుగు, రాళ్ళు, మట్టి తొలగింపువల్ల ఏర్పడే తరుగు అందులో చేరి ఉంటుందని ఈ

వాణిజ్యభూమి

మద్రాస్ స్టాక్ మార్కెట్‌లో లక్ష్మీమిల్స్, రాలీ కంపెనీల షేర్ల ధరల పెరుగుదల

మద్రాసు డిసెంబరు 22

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో నేడు లక్ష్మీమిల్స్ బాటాల (వాయిదా) ధర ఒక్క ఉదుటున 7-50 పెరగడంతో కొన్ని గ్రాముల కంపెనీల బాటాలలో నిదానంగా జరిగిన వ్యాపారం దెబ్బతిని మరుగున పడిపోయింది.

లోపస్ విషయంపై వచ్చిన వార్తలు కారణంగా లక్ష్మీమిల్స్ బాటాల (వాయిదా) ధర 91-50 నుండి ఒకసారిగా 7-50 పెరిగి 99-00 వద్ద ముగిసింది.

ప్లాంటింగ్స్‌లో కార్టర్‌లాసీ వ్యాలీ 3-82 వద్ద పెరుగుదల ధోరణి కనబరచగా బ్లూమౌంటెన్స్ బాటాలలో 2-06 వద్దకి పెరుగుదల ధోరణిలో లేకాలు జరిగాయి.

మిశ్రమ జాబితాలో ఇండియా సిమెంట్స్ మరో రెండు పైసలు పెరిగి 5-32 వద్ద ముగిసింది.

నగదు జాబితాలో రాలీస్ కంపెనీ బాటాలధర 8-00 పెరిగి 126-00వద్ద ముగియగా ప్రీమియర్ పెట్రోలైజర్స్, కోరమాండల్ పెట్రోలైజర్స్ కంపెనీల బాటాల ధరలు స్వల్పంగా పెరిగాయి

ముగింపు ధరలు

(డిసెంబరు 22)

వాయిదాజాబితా

దక్కన్ సుగర్స్ 6-15; బ్లూమౌంటెన్స్ 2-06; కొచిన్ మలబార్స్ 6-90; కజాలిదేవిడ్ టీ 26-60; జాకర్ లాసీవ్యాలి 5-92; పెరియకరమలై 2-76; లక్ష్మి 99-00; మధుర 17-25; సౌత్ ఇండియా విస్కోస్ 115-00 తిరువన్నూర్ రేయాన్స్ 12-25 ఆల్వా మినియమ్ ఇండస్ట్రీస్ 17-00; అశోక్ లేలాండ్స్ 6-00; బాన్సియా సిమెంట్స్ 12-45 ఇండియా సిమెంట్స్ 5-32; మెట్టూరు కెమికల్ 9-25

నగదుజాబితా

కెరూర్ వైశ్య బ్యాంకు భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1965) 92-50 4 1/2 శాతం (1966) 92-75 మధ్యదాన ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 95-00; 4 1/2 శాతం (1972) 92-00; 4 1/2 శాతం (1974) 90-50.

బ్యాంకులు :

ఇండియన్ బ్యాంకు 148-00; ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 137-00 పంజాబ్ నేషనల్ బ్యాంకు 22-12.

సుగర్స్ : అంబాత్రా 12-40; కాసెగ 64-50; ఇ. ఐ. డి. 17-37; టి.టి.పి. 12-50 మైసూరు 9-90.

రబ్బర్స్ : కైలాస్ 5-15; మలబార్ 27-75; రాలీగిరి 26-25 వైకుంఠం 96-44.

టీ:- దేవీపోలా 22-00; హైలెండియా 12-87 హైల్యాండ్ 12-6; వాన్‌సుఖ్ 22-57; పార్క్ హైడ్ 32-74; పిరి మెడ్ 24-25 యునైటెడ్ నీలగిరి 20-15.

కాఫీ:-కాఫీ ల్యాండ్స్ 17-85; రాజేంద్ర 18-25

కెమికల్స్:-బెంగళూరు పులెక్స్ 130-50; బిలింగ్ హామ్ 116-00; లోయంబత్తూరు కాటన్ 115-00, లోయంబత్తూరు పులెక్స్ 165-00,ధన లక్ష్మి 164-20; మెట్టూరు 160-00; ప్రీమియర్ 222-40; రాజలక్ష్మి 58-00; వసంత 140-00; వెంకటేశ 127-76.

సిమెంట్స్:-రిప్సా 11-50

కెమికల్స్:-ఫ్యాక్స్ 4-80; తిరువాన్కూర్ కెమికల్స్ 17-10

ట్రాన్స్‌పోర్ట్:-ఫ్రాండర్ట్ మోటార్స్ 9-50 ట్యూడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 175-00

మిశ్రమజాబితా:-విస్సా 182-50; కార్బొరెండమ్ 178-00; మద్రాస్ రబ్బర్ 10-00; ఫ్యాక్టరీ ఫ్రెష్ 2-42; రాలీ ఇండియా 126-00; చెక్‌స్టూల్స్ 72-00; యునైటెడ్ బ్రెవరీస్ 22-50 వెస్టర్న్ ఇండియా ప్లైయుడ్స్ 105-81.

నూనెగింజల ధరలు

బొంబాయి, డిసెంబర్ 22

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో వ్యాపారం నేడు కూడా నిస్తేజంగానే జరిగింది. స్వల్పంగామా, చిన్నగానూ జరిగిన బేరాలలో ధరల మార్పులు స్వల్పంగా ఉన్నాయి. రెడీ ధరల మార్కెట్‌లో కూడా ధోరణి నిస్తేజంగా ఉంది మొత్తం మీద అముదాలలో 5 వేల క్వింటాళ్ల వ్యాపారం జరిగింది.

అముదాలు (ఏప్రిల్) ప్రారంభ ధర 137-12 కనిష్ఠ ధర 136-25 ముగింపు ధర 136-37,

వేరుసెనగ రెడీ 97-50

వేరుసెనగ మూవె రెడీ 40-90,

ఆవనెలు (ఏప్రిల్) 160-75.

బొంబాయి స్టాక్ మార్కెట్

బొంబాయి, డిసెంబరు 22

బొంబాయిస్టాక్ ఎక్స్ఛేంజిలో ప్రముఖ కంపెనీల బాటాలకు మద్దతు లభించడంతో నేటి వ్యాపారంలో పెక్కు కంపెనీల బాటాల ధరలు మరింత వెనుగుదల చూపాయి.

ఇండియన్ బరన్స్ బాటాలకు కలకత్తా స్టాక్ మార్కెట్ నుండి మద్దతులభించింది కొద్దిగా కోలుగోలు జరిగి సెంచరిమిల్స్ సెపిల్ రేయాన్స్ బాటాల ధరలు పెరుగుదల చూపిన క్రమేణా చివరకు అపెరుగుదల తోలపడింది. నేడు జాబితాలో బేరియంకెమికల్స్ బాటాలధర 54-00 నుండి ఒక్కసారిగా 68-00కి పెరిగింది సింథటిక్స్ అండ్ కెమికల్స్ బాటాలధర 2-50 పెరిగి 90-50వద్ద ముగిసింది.

స్టీల్స్‌లో కాత అర్డినరీ 145-00 నుండి 145-50కి. ఇండియన్ బరన్స్ బాటాలధర 28-15 నుండి 28-25కి పెరిగాయి.

టెక్ స్టయిల్స్‌లో సెంచరిమిల్స్ 568-50 వరకు పెరిగినా చివరకు తగ్గి స్వల్ప పెరుగుదలతో 56150 వద్ద ముగిసింది. కోహినూర్సు 225 వద్ద స్టాండర్డ్ ఉండగా 339-00 వద్ద నిలకడగా ఉండిపోయాయి డైయింగ్స్ బాటాలధర మాత్రం స్వల్పంగా తగ్గి 47-90 వద్ద ముగిసింది.

మిశ్రమ జాబితాలో నేషనల్ రేయాన్స్ 441-50వద్ద మార్పులేకుండా ప్రారంభమై 444-00 కి పెరిగి చివరకు 443-00 వద్ద ముగిసింది. వోల్టాస్ 1-50 పెరిగి 212-50 వద్ద, జేలాపూర్ సుగర్స్ 3-00 పెరిగి 179-00 వద్ద ముగిసింది. గ్వాలియర్ రేయాన్స్ 27-20 కి స్వల్పంగా పెరిగింది. ఇండియన్ డైస్టఫ్ 206-00 వద్ద. హిందుస్తాన్ మోటార్స్ 15-64 వద్ద, ప్రీమియర్ ఆటో 75-50 వద్ద. ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 281-00 వద్ద మార్పు లేకుండా ముగిసాయి. అసోసియేటెడ్ సిమెంట్స్ 142-25 కి, బొంబాయి అర్మా 45-60 కి, సిండియా స్టీమ్ 14-88కి జాతాఇండిగోలు 218-25కి తగ్గాయి.

సెక్యూరిటీలలో 4 శాతం (1981) రుణం 90-00 కి తగ్గింది.

షేర్ల ధరల పోడి :-

స్టీల్స్:- కాత అర్డినరీ 145-25 146-50; 146-00 145-50 245-00. ఇండియన్ బరన్స్ 28-15, 28-25 28-00 28-25. 28-50.

టెక్ స్టయిల్స్:-బొంబాయిడయింగ్ 48-00, 48-10 47-90, 47-80 48-00 సెంచరి మిల్స్ 565-00. 562-50; 561-00, 561-50 551-00 కోహినూర్ 224-50, 225-50, 224-00, 225-00 224-50 స్టాండర్డ్ 339-00, 341-00, 339-00, 339-00, 339-00, స్వదేశీ 151-00 151-00 151-00

మిశ్రమ జాబితా:- అసోసియేటెడ్ సిమెంట్స్ 142-25,142-25,142-00 142-25;142-50 జేలాపూర్ సుగర్స్ 177-50; 179-00; 179-00; 178-00; 177-00: బొంబాయి అర్మా పాత 45-70; 45-70; 45-60 45-60; 45-70. నేషనల్ రేయాన్స్ 444-50 444-00;441-50;443-00 441-50; హిందుస్తాన్ మోటార్స్ 15-64; 15-68; 15-64, 15-64; 15-64, ప్రీమియర్ ఆటో 75-80; 75-80; 75-00; 75-80; 75-80; ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 281-00 281-00, 280-50; 281-00; 281-00; సిండియా 14-86; 14-92 14-84; 14-82; 14-92; కాత సిమెంట్ 19-20; 19-32; 19-16; 19-16; 19-08; కాత టెక్ 218-50; 219-25; 218-25; 218-25; 218-25; టాటా 211-00 212-50; 211-00; 212-50, 211-00.

(ముగింపుధరలు)

(డిసెంబరు 22)

స్టీల్స్:- కాత అర్డినరీ 145-50 ఇండియన్ బరన్స్ 28-25

టెక్ స్టయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 47-90; సెంట్రల్ ఇండియా 39-00: సెంచరి 561-50; ఇండియా యునైటెడ్ అర్డినరీ 8-85, ఇండియా యునైటెడ్ డిఫర్డ్ 0-62; కోహినూర్ 225-00; స్టాండర్డ్ 339-00 స్వదేశీ 151-00.

మిశ్రమ జాబితా- అసోసియేటెడ్ సిమెంట్స్ 142-25; జేలాపూరీ సుగర్ 179-00, బొంబాయి అర్మా పాతది 45-60; బొంబాయి పెట్రోల్ 1-20; ఇండియన్ కాపర్ 2-44; నేషనల్ రేయాన్స్ 443-00; హిందుస్తాన్ మోటార్స్ 15-64;ప్రీమియర్ ఆటో 75-80; ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 281-00; సిండియా 14-86 కాత సిమెంట్స్ 19-16;కాతాలో టోటిక్స్ 218-25; వోల్టాస్ 212-50 ముకుంద్ బరన్స్ 12-56; ఫటాస్ 127-50; కాత సిమెంట్స్ 81-75; ఒరిస్సా సిమెంట్స్ 10-44; శివరాజ్ పూర్ 14-76; కాత టెక్ 50-00; చాల్‌చంద్‌నగర్ 129-50; విమ్‌కో 145-50

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు, డిసెంబరు 22

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం మందకొడి ధోరణిలో సాగి నేడు కూడా బేరాలు ఏమీ జరగలేదు.

ముగింపు ధరలు (డిసెంబరు 23)

అర్డినరీ బాటాలజాబితా:-

కాక్ స్టయిల్స్:-ఆజమ్‌జాహి 40-00 డి.బి.ఆర్. 50-00, ఎస్. ఎస్. కె. 1-00, పిరి సిల్క్ 6-37. ఉస్మాన్ సాహి 25-00, సూర్యలక్ష్మి కాటన్ 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00, వెస్టగన్ కెమిస్టయిల్స్ 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 10-00, విజయా స్పిన్నింగ్ 10-00 ఆంధ్రా కాటన్ 100-00. మదనపల్లి స్పిన్నింగ్ 25-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్ సూటికల్స్ 15-00. కెమికల్ ఫైబర్స్ 6-37. ఆటోకెమికల్ అండ్ సింథటిక్స్ 8-10. కోరమాండల్ పెర్టిలైజర్స్ 9-12. హిందుస్తాన్ పోలిమర్స్ 100-00. హిందుస్తాన్ పోలిమర్స్ కొంతభాగం చెల్లించినది 75-00

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 11-90

సుగర్స్:- నిజామ్‌సుగర్ 46-00.

ఇంజినీరింగ్స్ :- అల్విన్ మెటల్స్ 11-20 మోపెడ్స్ ఇండియా 10-00 ఆంధ్రాఫౌండ్రి 10-00.

మిశ్రమజాబితా:- సింగరేణి 8-40 వజీర్ సుల్తాన్ 24-75, తుంగభద్రా ఇండస్ట్రీస్ 14-00, రోలర్ ఫ్లోర్ 5-75. ఆస్బెస్టాస్ సిమెంట్స్ 82-00. పోటర్స్ 12-00, పన్నమ్ సిమెంట్స్ 92-00. ఇండియన్ టెలిఫోన్స్ 118-00. ఆటోఫిన్ లిమిటెడ్ 45-00 శ్రీరామ్ ఫిబ్రిక్స్ 10-00 ఉపాస్ట్ 5-00.

ప్రిఫరెన్స్ బాటాల జాబితా:-

కాక్ స్టయిల్స్:-పిర్ సిల్క్ 6 శాతం 125-00; ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.3శాతం 10-00; సూర్యలక్ష్మి కాటన్ 9.5శాతం 10-00; వెస్టగన్ కాక్ స్టయిల్స్ 9.5శాతం 100-00; తెలంగాణా స్పిన్నింగ్ 9.5శాతం 10-00; విజయాస్పిన్నింగ్ 9.5 శాతం 100-00; ఆంధ్రాకాటన్ 9.5శాతం 100-00; మదనపల్లి స్పిన్నింగ్ 60-00.

మిశ్రమ జాబితా:-నిజామ్‌సుగర్ 5 శాతం 16-00; నిజామ్‌సుగర్ 4శాతం 14-00; సిర్పూర్ పేపర్ 6 శాతం 61-00; వజీర్ సుల్తాన్ 7శాతం 78-00 పన్నమ్‌సిమెంట్స్ 9.3శాతం 92-55; ఆంధ్రాఫౌండ్రి 9.5శాతం 100-00; ఉపాస్ట్లార్ 10శాతం 50-00

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4శాతం (1976) 88-00; 4 1/2 శాతం (1974) 88-00; 4 1/4శాతం (1970) 90-00; (1972) 88-00: 4శాతం (1967) 95-00; (1968) 94-00; (1969) 92-00; (1971) 86-00; 5 1/2 (1977) 98-00; (1987) 91-25

హైదరాబాద్ స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00; (1969) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:- 4 1/4శాతం (1970) 92-00; 4 3/4శాతం (1975) 94-00; 5శాతం (1976) 88-00; 5 3/4శాతం (1977) 69-00;

డిబెంచర్లు:- తుంగభద్ర ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

రైల్వేలు:-

ఎస్. ఎస్. రైల్వే 6శాతం 210-00 ఎస్. ఎస్. రైల్వే 6శాతం 220-00

యూనిట్ ధర

బొంబాయి, డిసెంబర్ -22

నేడు యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపు ధర 10-35కి కొనుగోలు ధర 10-00.

నగర మార్కెట్

హైదరాబాద్, డిసెంబర్ 22

రెడీ ధరలు:-

ఆముదాలు	158-00
ఆముదం	87-00
వేరుసెనగ	162-00
వేరుసెనగ మూవె	41-50
వేరుసెనగ పిట్టు	44-00

బొంబాయి మార్కెట్

గురువారం, 22-12-1966

వెండి కిలో	361-00
లవంగాలు	295-00
మిరియాలు	215-00
పాదరసము	7400-00
పుదీన	122-00
కర్పూరం	25-00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	97-60
నిజాం	98-50
కోరమాండల్ రెడీ	102-00
అవిసె చిన్నవి	87-00
అవిసె పెద్దవి రెడీ	99-00
అవిసెనూనె రెడీ	41-50
ఆముదాలు (మద్రాసు)	72-50
ఆముదాలు పెద్దవి	71-50
వేరుసెనగ నూనె	40-90
ఆముదం (మొదటి)	49-50
ఆముదం (రెండవ)	38-50
కొబ్బరినూనె రెడీ	47-50

అమెరికా దాడులవల్ల రెండున్నర లక్షల మంది బాలల మృతి

వియత్నామ్ ప్రజల దయనీయ పరిస్థితిగురించి అమెరికా పత్రిక వివరణ

న్యూయార్క్, డిసెంబర్ 22 (ఎ. ఎఫ్. పి)

అమెరికా బాంబులు వెయ్యడం వల్ల ఇతర సైనిక చర్యల వల్ల 1961 వ సంవత్సరంనుండి వియత్నామ్‌లో రెండున్నర లక్షల మంది పైగా పిల్లలు మరణించారని న్యూయార్క్‌లోని ఒక కాథలిక్ సంస్థకు చెందిన అధిపతి వెల్లడించారు.

వియత్నామ్‌లోని దారుణ పరిస్థితిని వివరిస్తూ ఆయన వ్రాసిన వ్యాసాన్ని ఫొటోలతో నవో "రాంపార్ట్" అనే పత్రిక ప్రచురించింది.

అమెరికా ప్రయోగించిన నేపామ్ బాంబులవల్ల లక్షలాది బాలలు అంగవికలురై నారు. కొంతమందికి కండలు తగిలిపోతే, మరి కొంతమందికి కాళ్ళూ చేతులూ తగిలిపోయాయి మరికొంతమందికి చర్మాలు కాలిపోయాయి. అమెరికా బాంబుల ప్రమాదానికి గురైన విద్వంసమైన ప్రాంతాలలో కాళ్ళు చేతులూ లేని పసిబాలలు కొంతమంది ఎటూకదల లేక మళ్ళీ తీగెల మధ్య చిక్కుకుపోతే, మరి కొంతమంది పొట్టలో దేకుకొంటూ పోతున్న హృదయ విదారక దృశ్యాలు ఆ పత్రిక ప్రచురించిన ఫొటోలలో కనిపించారు.

మృతిచెందిన రెండున్నర లక్షలమంది లేక క్షతగాత్రులైన ముక్కుపచ్చలారని పసికందుల సంఖ్య మరో ఏడున్నర లక్షలకు పైగా ఉంటుంది పుట్టినప్పటి ఆహారం కొరవడి వ్యాధులకు గురి అయి అనుపత్రులు పాలైన వేలకు వేల మంది పానాఅస్థవడుతున్నారు. చివరకు ఆసుపత్రులలో సరిగా చికిత్సా పరికరాలు కూడా లేవు. మరికొన్ని వేల మంది క్షయ మొదలైన వ్యాధులలో తిమికుంటూ నిరాయక శిబిరాలలో ఎప్పటికప్పుడు కొనప్రాణాలతో బ్రతుకు ఈడుస్తున్నారు.

జీవితావసరాలకు కూడా నోచుకో లేని సుమారు పదివేల మంది అనాథశరణాలయాల పాలైనారు. మరికొన్ని వేల మంది పట్టణాలలో భిక్షాటన చేసుకోవలసి వచ్చింది.

1961వ సంవత్సరం నుండి సుమారు 4 లక్షల 15 వేల మంది సివిలియన్లు మరణించి ఉంటారని కాథలిక్ సంస్థ అధిపతి ఫేస్బర్ తన వ్యాసంలో తెలిపారు.

వియత్నామ్‌జనాభాలో సగం మంది 16 సంవత్సరాలలోపు వయస్సుకలవారే. ఆ వయస్సుకు పైబడిన ప్రతి యువకుడూ నేడు పోరాటంలో పాల్గొంటున్నాడు. దానిని బట్టి వియత్నామ్ పల్లెలపై అమెరికా ప్రయోగించిన నేపామ్ బాంబులకు గురయ్యేవారిలో కనీసం 70 శాతం మేర అయినా బాలలే ఉంటారనేది స్పష్టం.

వైద్య సహాయార్థం ఆసుపత్రులకు వచ్చే రోగులలో ఎవరికైనా ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలున్నట్టు తోస్తే వారికి డాక్టర్లు కనీసం మందులు ఇవ్వడానికి కూడా నిరాకరిస్తున్నారు. ఏవైనా బాధర్మ సంస్థలు సేవచేయబోయినా రాజకీయ కారణాలను పురస్కరించుకొని ప్రభుత్వం ఆటంకాలు కల్పిస్తున్నది.

నేపామ్ బాంబులవల్ల తీవ్రంగా గాయపడిన వారికైనా శ్వేతజాతీయుల ఆసుపత్రులకు తరలించడానికి అనుమతించాలని 1965 ఆఖరులో ఒక స్విడ్జర్లాండ్ సంస్థ విజ్ఞప్తి చేయగా అమెరికా ప్రభుత్వం సమేమీరా అంగీకరించలేదు. అంగవికలులై భయంకరమైన స్థితిలో ఉన్న పిల్లలను బయటి ప్రపంచం వారి కంటపడకుండా చేయాలని హామింగ్టన్, సైగాన్ ప్రభుత్వాలు సంకల్పించాయని స్విస్ సంస్థ చెప్పినట్లు పేస్బర్ వ్రాశారు.

దిక్కులేకుండా పోయిన పట్టణ ప్రాంత బాలికలు పిన్న వయస్సులో వేశ్యలవుతున్నారు. విదారకనిపించని యువకులు సామూహికంగా కూడా ఆత్మహత్యలకు ఒడిగడుతున్నారని పేస్బర్ వ్రాశారు.

వియత్నామ్‌లోని బాలల పరిస్థితిపై తక్షణమే పరిశీలన జరిపించి, వారి పాలిటి కాపాడడానికి చర్యలు గైకొనాలని సమితికలిగిన శిశుసంక్షేమ సంస్థకు రాబర్ట్, అనే పత్రిక విజ్ఞప్తి చేసింది.

హనోయ్‌లో వందలాది మంది మరణం

హాంకాంగ్, డిసెంబర్ 22

హనోయ్‌లో ప్రజలు నివసించే ప్రాంతాలపై అమెరికా విమానాలు ఈ వారంలో నాలుగు సార్లు దాడులు జరిపి బాంబులు వేయడం వల్ల వందలాది మంది మరణించడమూ, గాయపడడం జరిగినదని ఉత్తర వియత్నామ్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ప్రజలు నివసించే ప్రాంతాలపై దాడి చేయలేదనీ అమెరికావాదనను ఖండిస్తూ ఆ విషయాన్ని వారు మరుగు పరచజాలరని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ సభ్యులను దాడులకు గురియైన ప్రాంతాన్ని చూపించట్టు ఆ సంస్థ తెలిపింది. అమెరికా దాడులలో పేల్చబడిన రుమేనియా రాయబారి కార్యాలయాన్ని ఆ సభ్యులు చూశారు. అమెరికా కంపెనీల గుర్తులుకల బాంబుల శకలాలు కూడా కమిషన్ సభ్యులకు చూపడం జరిగింది. బాంబులతో వియత్నామ్ ప్రజలను భయపెట్టి లొంగదీసుకోవాలనే దుష్ట యత్నంలో యుద్ధాన్ని విస్తరించడానికి చర్యలను కప్పిపుచ్చుకోవటానికే అమెరికా శాంతి చర్చలంటూ ప్రతివాదిస్తున్నదనేది దాని వల్ల స్పష్టమవుతున్నట్టు ఆ వార్తాసంస్థ వివరించింది.

అధికంగా వరిపంట లభించడానికి కొత్తరకం విత్తనాలు

రాష్ట్రంలో ఉపయోగించాలని పరిశోధనా కేంద్రం సిఫార్సు

హైదరాబాద్, డిసెంబరు 22 (యు ఎన్ ఐ; పి టి ఐ.)

కాయిదుగ్ నేటివ్ 1 వడకంటె 30 శాతం అధికం పంట కాలుబడి నిస్తే కొత్తరకం అనతగిన వరి 8 విత్తనాలను ఆంధ్రప్రదేశ్‌లో ఉపయోగించాలని సిఫార్సు చేసినట్టు స్థానిక వరి పరిశోధనా సంస్థ అధికారి డాక్టర్ ఎస్. వి. ఎస్. శాస్త్రి చెప్పారు.

వివిధ కేంద్రాలలో ఈ కొత్తరకం విత్తనాలనుపయోగించి ప్రయోగాలు చేయగా సగటున ఒక హెక్టారులో 1,218 కిలోగ్రాముల వడ్లు దిగుబడి వచ్చాయని డాక్టర్ శాస్త్రి నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

మన దేశంలో నత్రజని చాలా పరిమిత ప్రమాణంలో లభిస్తుండడం దృష్ట్యా అంతగా సారవంతం కాని భూములలో నత్రజనిని మరింత సమర్థవంతంగా వినియోగించుకొనే శక్తి ఈ కొత్తరకం విత్తనాలకు ఉన్నదని ఆయన చెప్పారు

ఈ కొత్తరకం విత్తనాలు వాడిన పంట దేశకందడానికి మామూలు పంటకంటే మరో 10-14 రోజులు ఎక్కువ పడుతుంది.

మన దేశంలో నీటి సరఫరా తగినంతగా ఉన్న చోట్ల ఒకే పంట పండించే భూములలోనూ, రెండు మూడు పంటలు పండించే భూములలోనూ ఈ విత్తనాలను ఉపయోగించుకోవచ్చునని ఆయన చెప్పారు.

శంకరాచార్య, సంతల నిరశన దీక్షలు

మంత్రివర్గం చర్చించట్టు సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

కేంద్రమంత్రివర్గం నేడు ఎజండాలోని అంశాలను చర్చించడానికే దాదాపు పూర్తి కాలాన్ని వినియోగించింది.

అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ నిరాహారదీక్షవల్ల, ఉత్పన్నమైన పరిస్థితి చర్చకు రాలేదనీ అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

అండమాన్, నికోబార్ దీవులలో గోవధనిషేధం అమలుకు సంబంధించిన విషయం చర్చకు వచ్చినప్పుడు కూడా పూరీ శంకరాచార్య నిరశన దీక్ష గురించి స్వల్పంగా మాత్రమే చర్చ జరిగింది.

ఈ విషయాలపై మంత్రివర్గం ఇదివరకటి సమావేశాలలోనే చర్చించి, పంజాబ్, గోవధ నిషేధం సమస్యలపై దృఢవైఖరితో కూడిన విధానాలను రూపొందించింది. ఈ సమస్యలవల్ల ఉత్పన్నమైన పరిస్థితులను చక్కబెట్టే విషయం ప్రధాని, హోంశాఖ మంత్రి చూచుకొంటారు.

'లా' పరీక్షలను రద్దు చేయడం జరగదని దఫ్తారీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పిటిఐ)

న్యాయశాస్త్ర విద్యాభ్యాసానికి బార్ కౌన్సిల్ సూచించిన మూడేళ్ళ కాలపరిమితిని త్వరలో తగ్గించడం జరుగుతుందని అటార్నీ జనరల్ శ్రీ సి. కె. దఫ్తారీ చెప్పారు.

"లా" పరీక్షలను రద్దు చేయడం మాత్రం జరగదనీ, అయితే పరీక్షల పద్ధతిలో చెప్పుకోదగిన మార్పులు చేస్తారని ఆయన అన్నారు.

శ్రీ దఫ్తారీ నిన్న ఇక్కడ డి.ఎ.వి. కాలేజ్ న్యాయశాస్త్ర విభాగంఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని న్యాయశాస్త్రం విద్యార్థులకు పరీక్షలు, ప్రాక్టికల్ ట్రైనింగ్ చాలా ముఖ్యమని అన్నారు. ఒక డిగ్రీ తెచ్చుకున్నంత మాత్రాన, కోర్టులలో వాదించగలిగిన సామర్థ్యం, పరిజ్ఞానం వస్తుందనలేని అన్నారు.

అడ్వొకేట్ల చట్టం క్రింద బార్ కౌన్సిల్ నియమావళిలోని కొన్ని నిబంధనను రద్దు చేయాలని లా కాలేజి విద్యార్థులు ఇటీవల సాగించిన ఆందోళనను ప్రస్తావించి, న్యాయశాస్త్ర విద్యాభ్యాస విషయాలకు సంబంధించిన బార్ కౌన్సిల్ కమిటీ అధివరకే పెక్కు సవరణలు సూచించినదని శ్రీ దఫ్తారీ చెప్పారు. ఈ మార్పులవల్ల విద్యార్థులు పట్ల పై తెచ్చగలన్న ఆశాభావం ప్రకటించారు.

వచ్చేఏడు ఆంధ్రనుండి కొరత రాష్ట్రాలకు ఆరు లక్షల టన్నుల ధాన్యం

హైదరాబాద్, డిసెంబర్ 22 (పిటిఐ)

ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చే సంవత్సరం కొరత రాష్ట్రాలకు ఆరు లక్షల టన్నుల ఆహారధాన్యాలు, వీటిలో అధికభాగం బియ్యం రవాణా కావచ్చునని తెలుస్తున్నది. ప్రభుత్వం వసూలు చేసే బియ్యం త్వరితగతిని రవాణా చేయడానికై అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని దక్షిణ మధ్య రైల్వే కేంద్ర కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటన తెలియజేస్తున్నది.

విద్యా ప్రమాణాల మెరుగుదలకు బలరామిరెడ్డి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 22

విద్యా కమిషన్ సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైనంత వరకు అమలు జరపగలదని విద్యా మంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడిక్కడ హామీ ఇచ్చారు.

విద్యావేత్తల సదస్సు రెండవరోజు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ బలరామిరెడ్డి పై విధంగా అన్నారు.

విద్యా కమిషన్ సిఫార్సులనుఅమలు జరిపే విషయంలో ప్రభుత్వం ఆర్థిక సంబంధమైన లోటుపాటులకు ఆలోచించవలసి ఉంటుందని కూడా ఆయన అన్నారు.

విద్యా ప్రమాణా పతకాన్ని ప్రవేశపెట్టి, రాష్ట్రంలోని మూడువిశ్వవిద్యాలయాల వైస్ చాన్సిలర్లు, ఇతర అధికారులు విద్యా ప్రమాణాలను మెరుగు పరచేటట్లు పాఠ్యాంశాలను తగువిధంగా మార్చాలని మంత్రి సూచించారు. అభివృద్ధి చెందిన దేశాల విశ్వవిద్యాలయాలతో పోలిస్తే మన విశ్వవిద్యాలయాలలోని పాఠ్యాంశాల ప్రమాణాలు చాలా తక్కువ గనుక విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే కృషి జరగవలసిన అవసరత ఎంతైనా ఉన్నదని ఆయనఅన్నారు

రాష్ట్రంలో కళాశాలలసంఖ్య త్వరితగతిని పెరగడం విద్యా ప్రమాణాలు పడిపోవడానికి ఒక కారణమని శ్రీ బలరామిరెడ్డి అన్నారు. ఈ సంవత్సరం పదికళాశాలలను కొత్తగా ప్రారంభించారు. ఇందులో చాలా కళాశాలలకు తగిన పాలన సంపత్తి లేదు ఈ కళాశాలలోని క్రమ నిర్వహణకుగాను అవసరమైన అన్ని పాఠ్యాంశాలను కల్పించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. లని ఆయన వివరించారు.

జె. పి. నాయక్ సూచన

విద్యా కమిషన్ సిఫార్సులను సాధ్యమైనంత వరకు అమలు జరపడానికిగాను వాలుగల ప్రభుత్వశాఖలలో విద్యా పథకాలను తగు విధంగా మార్చాలని కమిషన్ కార్యదర్శి శ్రీ జె. పి. నాయక్ సూచించారు.

విద్యా కమిషన్ సిఫార్సులలో అధిక ధనవ్యయం జరిగే సిఫార్సుల అమలుకుగాను కేంద్రం సహాయం చేయ్యాలని శ్రీనాయక్ సూచించారు.

విద్యార్థులు జాతీయాభివృద్ధికృషిలో పాలొగొనేటట్టు చేయడమే విద్యార్థుల జాతీయ సేవా పథకాన్ని సూచించడంలో కమిషన్ ఉద్దేశమని శ్రీ నాయక్ వివరించారు.

ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బుర్రియా సభాపాలకులతో సమావేశాలకు మంత్రి స్వాగతంచెప్పారు డిప్యూటి డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ వందన సమర్పణ చేశారు.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు

హైదరాబాద్-7, (అం. ప్ర)

(పోస్టల్)

కావలెను

హెడ్‌క్లర్క్ (వంటవాడు) ఉత్తర, దక్షిణ భారత వంటకములు, పలహారములు, విందు భోజనములు అతిశ్రేష్టముగా వండవలెను. మాంసాహార వంటకములు వచ్చువారికి ప్రాధాన్యత యివ్వబడును.

వేతనము అనుభవము, సమర్థతలపై నిర్ణయించబడును. అనవరి 1, 1967 లోగా వార్డెన్‌గారి పేర దరఖాస్తులు పంపవలెను.

అమ్మకమునకు

అవసరము, హైదరాబాదులో ఫిలిం సూడియోకు బాయ్‌లైన్ ప్రొడ్యూసర్ (ఇండిపెండెంట్)కు సమీపంలో ప్రశాంతతోటకు అనువైన చదునుచేసిన పెద్దఖాళీ స్థలంతోను, వాకింగ్ గార్డెన్‌తోను వున్న ఒక పెద్ద సక్కాశభవనం అమ్మకానికి గలదు. వలయువారు ఉ. 9 నుంచి సా. 6-00 గంటల మధ్య సర్దార్ మియాం 20-4-157, ఆఫీస్ ఇల్ మియాం ఎంబ్రాయిడరీ ఫ్యాక్టరీ (కార్పోట్), మక్కామసీదు కమాన్ లోపల, లాడ్‌బజార్, హైదరాబాద్ చిరునామాతో సంప్రదించండి.

(అర్. 5155)

అన్ని భాషలలో

ఎలిగ రకాల రబ్బర్ స్టాంపులు

కాపర్ నేమ్ ప్లేటు"లు

చప్రాసీల బ్యాడ్జీలు ఎంబోస్డు, మొ

సుందర్ అండ్ కో

87 కోఠి బస్ స్టాండ్, సుల్త

ఖషీర్‌బాగ్‌లో మంచిఅవకాశం

ప్లాట్లు ఆఖరిసారి వేలం

25-12-66 ఆదివారంనాడు

ఉ. 10-00

ఖషీర్‌బాగ్ సహకార్‌యార్ బంగ్లాలోనే ఏమీలేని సుమారు అయిదుటు రిజస్ట్రేషనుతో కూడా అయినట్టి వివిధ వైశాల్యాలలో గల పాయి ఓపెన్ ప్లాట్లు వేలం వేయబడును. ఇక్కడ నీరు, డ్రయినేజి, ఎలక్ట్రిసిటి, టెలిఫోన్ సదుపాయాలు సులభంగా అభిస్తాయి. 40అ. వెడల్పు రోడ్డుప్రక్కన వున్నాయి

ఎస్. ఎస్. ఆక్షనీర్

గవర్నమెంట్ లైసెన్స్

ఉస్మాన్‌గంజ్ ఎదుట లోయిఖానారోడ్. హైదరాబాద్-12

(BAP)

మీ కాన్వొకేషన్ ఫొటోలకు

నూనెద్దకు విచ్చేయండి

అదనపు ఛార్జీలు లేకుండా

గౌను, హుడ్ అభిస్తాయి

ప్రతి ఆర్డరుపైను 1967 బుక్ క్యాలండరు ఇవ్వబడును.

మోహన్ ఆర్ట్ స్టూడియో

క్యాంకువిధి. సుల్తాన్‌బజార్

హైదరాబాద్

శ్రీ బాబూమల్కైత్‌గారి

మరణమును చూడవలెను

అల్లారుముద్దుగా ప్రేమించి పెంచిన ఆడబిడ్డను. మీమీద ఆశలతో, ఆకలితో విమనస్కురై యుండగా తండ్రి పోయెను. తరిగి 6 పంపత్సరములు మళ్ళీ తండ్రి వచ్చెను. ప్రతిరోజు పండుగే. ప్రతిరోజు పెళ్ళి పిల్లలు వారికి ఎట్టి పీడలు ఉన్నా లేక గాలి చేతబడులు మీద నమ్మకము గొడ్డుగా పెరుగుచుండెను. ఇప్పుడు ఎట్టి గొప్పవారైనను చేయలేనన్న మల్కైత్‌గారిని దర్శించండి. ఆపదలకు ఉచ్చరి కారణ చెప్పగలరు. పీడకాని తరుణం మీకు ఉచ్చరాగ చేయుచున్నారు. ఒక పర్యాయము దర్శించడమైనచో మీరు అన్ని విషయములు తెలుసుకొగలరు. మళ్ళీ ఎప్పటికీ రుంపోదు

లోలక్ పూరి. ప్రాగాటూల్స్ వద్ద

హైదరాబాద్ - (ఎ. పి)

(R-5136)

కాపలెను

పుట్ బెర్ లో పూర్వానుభవంవున్న ఒక సేల్స్‌మన్ కావాలి. రి డెక్కన్ సూ అండ్ లెదర్ వర్క్స్, 1-1-367, బాగ్‌లింగంపల్లి, ముషీరాబాద్, హైదరాబాద్. చిరునామాకు దరఖాస్తులు పంపండి.

(ఆర్ -4149)

రష్యా నుండి 2 లక్షల టన్నుల గోధుమ సరఫరా

రవాణా చార్జీలనుకూడా భరిస్తున్నట్టు ప్రధానికి కోసిగిన్ లేఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి. టి. ఐ)

మన దేశంలో ప్రస్తుతం నెలకొన్న ఆహార కొరతను తట్టుకోవడానికిగాను రెండు లక్షల టన్నుల మేరకుగోధుమను కానుకగా ఇవ్వాలని రష్యా నిర్ణయించింది

సోవియట్ ప్రధాని కోసిగిన్ తమ నిర్ణయాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి తెలిపారు.

ఈ గోధుమ రవాణాకు అవసరమైన ఆదేశాలను సోవియట్ ప్రభుత్వం తమ సంస్థలకు జారీ చేసింది. రవాణా చార్జీలను కూడా రష్యాయే భరిస్తుంది.

కోసిగిన్ తమ ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియజేస్తూ ప్రధానికి లేఖను ఇక్కడి సోవియట్ దౌత్యాధికారి విలాయనిన్ మ్నోవ్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి నేటి మధ్యాహ్నం అందజేశారు.

కొంత కాలంపాటు ప్రధానిగా హిందీయేతర ప్రాంత వ్యక్తి

డాక్టర్ లోహియా అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

హిందీ మాట్లాడని ప్రాంతానికి చెందిన వ్యక్తి కొంత కాలంపాటు ప్రధానిగా ఉండడం మంచిదని తాను అభిప్రాయపడుతున్నట్టు నేడు ఇక్కడ ప్రెస్ క్లబ్‌లో ప్రసంగిస్తూ డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా అన్నారు

హాకీ విజేతలకు పాలం విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

బాంగ్‌కాక్ క్రీడోత్సవాలలో విజయం సాధించి నేటిరాత్రి ఇక్కడికి తిరిగి వచ్చిన హాకీ క్రీడాకారుల బృందానికి రాజధాని నగరంలో మనంగా స్వాగతమిచ్చారు. నృత్యసంగీతాలతో పాలం విమానాశ్రయం మార్మోగింది.

చలిని కూడా లెక్క చేయకుండా హాకీ ప్రియులు వేయి మందికిపైగా స్త్రీ పురుషులు విమానాశ్రయానికివచ్చి పూలమాలలతోనూ పుష్పగుచ్ఛాలతోను ముంచెత్తారు. విద్యుద్దీపాల తోరణాలతో కన్నుల పండువుగా అలంకృతమైన పాలం విమానాశ్రయంలో "సంగ ప్రభాత్" లోయింగ్ విమానంధిగానే జనం పిల్లోల్లేగంతో నినాదాలుచేస్తూ క్రీడాకారులకు స్వాగతం పలికారు

హోల్కర్ రాకుమారుడు తిరిగి హిందూమతావలంబన

ఇండోర్, డిసెంబర్ 22 (పి.టి.ఐ)

ఇండోర్ మహారాణి ఉషాదేవినవతి సోదరుడు ప్రిన్స్‌రిచర్డ్ హోల్కర్ కు పాలనీదేవితో నిన్న రాత్రి ఇక్కడ వేదోక్తంగా వివాహం జరిగినది. సాలీబ్ అన్న పేరుగల కిరస్తానీయుడు హిందూమతం పుచ్చుకొని పాలనీదేవి అయింది. కరవీర్ మఠాధిపతి శంకరాచార్య ఆమెకు మంత్రోపదేశం చేశారు.

ఆకాశవాణి

ఆదివారం 25-12-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ/740 కిలోహెర్ట్జ్

ఉ. 6-00 సుప్రభాతం. మంగళధ్వని వార్తలు. రామ చరిత 6-10 భక్తిరంజని (విజయవాడనుండి కేంద్రం) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 పాటలు గోష్ఠి విలయ విద్వాంసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (విజయవాడనుండి కేంద్రం) 7-30 అమరవాణి (విజయవాడ నుండి కేంద్రం) 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సంగీతామృతం 9-00 వాతావరణ సూచన. సర్వం 10-00 మరాఠీ శ్రోతలకు 10-30 కన్నడ శ్రోతలకు 11-00 ప్రసార సమాప్తి.

12-30 బహ్వోంకలియే 1-00 రంగవల్లి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథ పే 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం 3-00 నాటిక (విజయవాడ నుండి కేంద్రం) 4-00 ప్రసార సమాప్తి.

సా. 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడ వారి 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 హిందీలో వార్తలు (ఉర్దూ) 6-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 6-30 వ్యాపారాయక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-51 దీక్ష 7-30 సమస్యాపూరణం 7-45 భారతీయ న్యాయశాస్త్ర పరిణామం ప్రసంగం ఎ. సాంబశివరావు 7-55 విరామ సంగీతం 8-10 విరామ సంగీతం 8-15 ఈమాసపు పాట 8-20 నగరవాణి 8-30 క్రీస్తుచేసిన ప్రేమతత్వం ప్రసంగం 8-40 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ప్రసంగం (ఉర్దూ) 9-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 9-45 రూపకం (హిందీ) 10-15 క్రిస్మస్ సంగీతం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణసూచన జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోహెర్ట్జ్)

సా. 5-30 నుండి రా. 11-10 వరకు శనివారములు మాత్రము

సా. 5-30 నుండి రా. 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్ట్జ్)

సా. 5-30 నుండి రా. 10-40 వరకు

39.42 మీ (3855 కిలోహెర్ట్జ్) (హైదరాబాద్ మాత్రమే)

ఉ. 6-00 హైదరాబాద్ ఎ వలె 7-30 లలితసంగీతం 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ. 12-30 ఎమ్. నీలారామానుజాచారి 1-00 హైదరాబాద్ ఎ వలె 2-10 గానసుధ 3-30 హైదరాబాదు ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోహెర్ట్జ్)

5-50 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-20 నిరామ సంగీతం 9-45 విజయవాడ వలె 10-30 హైదరాబాద్ ఎ వలె 10-40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉ. 6-00 మంగళమాతరం సుప్రభాతం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 పాటలు ధరలు 6-55 విరామసంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (సీనియర్లకు) 7-30 అమరవాణి 8-00 ఆంగ్లములో వార్తలు 8-16 హిందీలో వార్తలు 8-30 బొమ్మరిల్లు 9-00 ప్రసార సమాప్తి.

మ. 12-30 అన్నవరపు రామస్వామి వయోలిన్ 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి కేంద్రం) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా. 3-00 నవహంస్త్రి నాటిక 4-00 ప్రసారసమాప్తి.

సా. 5-30 స్థానిక ప్రకటనలు 5-35 ఏమ జనగణ! కథాకాలక్షేపం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందంగీ-15 పాండి యవార్తలు 6-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 6-30 వంటపిండి 7-00 తెలుగులో వార్తలు 7-15 క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యం ప్రసంగం 7-30 సరస వినోదిని సమస్యాపూరణం 7-45 మన సంస్కృతి ప్రసంగం ప్రసంగం 7-50 చిత్రతరంగిణి-సినిమా సంగీతం 8-15 హిందీలో కార్యక్రమము 8-45 సంగీతామృతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విరామ సంగీతం 9-30 మానవీయ మూలభావమహత్తరస్పష్టి 10-00 సంగీతోత్సవము (మద్రాస్ నుండి కేంద్రం) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన. ప్రసారసమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 16 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.E. Editor: Gora Sastry.

శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీరు దిన్నతనములో చెడుగాతిరిగినను లేక వయసుజాటిన కారణంగా బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుటవలనరోగము నయముకాక విసుగుచెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతిగాంచిన

డా॥రాయ్ గవర్నమెంట్ రిజిస్టర్డ్ సెక్స్ స్పెషలిస్టు

వారి అనేకవిధములైన గుప్తరోగములను నయముచేసిన వారిని కలుసుకొని పోగొట్టుకున్న శక్తిని ఆరోగ్యమును యౌవనమును సరల 24గంటలలో పొంది తమజీవితమును సుఖవంతము చేసుకొనుడు.

సరములయొక్క బలహీనతకు మందువల్ల లేక విద్యుచ్ఛక్తి యంత్రములవలనకూడా కాగు చేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము: ఉ. గం.8-00నుండి గం.1. సా. గం.4నుండి 9-30

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు, సెంట్ మేరీస్ రోడ్. మనోహర్ టాకీస్ సమీపమున

సికిందరాబాద్

స్టేట్ బ్యాంక్ సహకార-సంస్థల ద్వారా ఆయనకు అమ్మకంలో సహాయము చేయుచున్నది

ఈనాడు అతని విలువైన పశిపిపంటు తక్షణం అమ్మకమగుటకు సర్వసిద్ధం. ఎందుకనగా స్టేట్ బ్యాంక్ సహకార-సంస్థల ద్వారా వారాల సహాయముతో బాధ్యత వహింప పూనుకొన్నది.

ప్రతి సంవత్సరమున్ను 2000కు మించిన బ్రాంచీల ద్వారా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు దాని అనుబంధ బ్యాంకులు కో-ఆపరేటివ్ బ్యాంకులతో గాక యకాయకిగా సహకార-సంస్థలకు కూడా ఆర్థిక మరియు తదితర సహాయములను చేయుచున్నవి, మార్కెటింగ్ మరియు ప్రాసెసింగ్ సంస్థలు, చక్కెర ఫ్యాక్టరీలు, పారిశ్రామిక సహకార సంస్థలు కొనేవారి కోసం అమ్మకపుస్టోర్లు (కన్సూమర్ హోల్‌సేల్ స్టోర్లు) మరియు తదితర ఇటువంటి వారికి.

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

LPE Alyars. S. 227 TL.



రోజు

ఆంధ్ర ప్రేక్షక మహాశయుల ఆదరాభిమానములు చూరగొని ఆంధ్ర దేశమంతటా శతదినోత్సవములు జరుపుకుంటున్న అపూర్వ చిత్రం!

ఏవి.ఎమ్ ప్రొడక్షన్సు

తేనెమనసులు

డైరెక్షన్ : కృష్ణన్ పంజు

మాటలు : D.V.నరసరాజు

సంగీతం : M.S.విశ్వనాథన్

పాటలు : దాశరథి-ఆరుద్ర

నిర్మాతలు : వీరప్పన్ & కంపెనీ

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :- అనిల్‌ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్

G.V.RAO నవయుగ

AVM వారి కానుక

మా బంధువులు మా బంధువులు మా బంధువులు

ఆంధ్రప్రదేశ్ అంతటా యీ క్రింది కేంద్రములలో శతదినోత్సవం జరుపుకుంటుంది

దీపక్	—	హైద్రాబాద్	వెంకటేశ్వర టాకీస్	—	రాజమండ్రి
అలంకార్	—	సికింద్రాబాద్	మినర్వాటాకీస్	—	మచిలీపట్టణం
శ్రీనివాస్	—	వరంగల్	కనకమహల్	—	నెల్లూరు
అలంకార్	—	విజయవాడ	వెల్‌కంటాకీస్	—	భీమవరం
సరస్వతీ పిక్చర్ ప్యాలెస్	—	గుంటూరు	పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	—	తణుకు
శ్రీకృష్ణా సినిమా	—	విజయనగరం	రేలంగి చిత్రమందిర్	—	తాడేపల్లిగూడెం
శ్రీరామకృష్ణా పిక్చర్ ప్యాలెస్	—	విశాఖపట్టణం	మురళీటాకీస్	—	శ్రీకాకుళం
			ప్రతాప్‌టాకీస్	—	తిరుపతి
స్వామీ టాకీస్	—	రాజమండ్రి	విక్టరీటాకీస్	—	కర్నూలు

శివ వారం విజయవంతంగా నడుస్తున్న

ప్రభాత్ — ఖమ్మంమెట్టు అశోక్ — నిజామాబాద్ రోజ్ — కరీంనగర్